# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.29-01-2016 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 21-01-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/331- ది.03-11-2015న మంగళవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/332- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/333 - 1. విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ - 1 రెవిన్యూ విభాగము నందు పనిచేసిన శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు గారు వార్డు నెం.3ఎ లోని ప్లాటు నెం.119, 176 మరియు వార్డు నెం.4లోని డోరు నెం.78-8-6 గా గల స్థలమునకు 2011 నుండి వి.యల్.టి.గా నమోదు చేసి పన్ను విధించక పోవుట వలన నగరపాలక సంస్థకు ఆర్ధికముగా నష్టము జరిగినదని, సంబంధిత అసిస్టెంటు కమీషనరు -1 గారు తమ రిపోర్టు నందు తెలిపినారు.

2. దానిపై సంబంధిత రెవిన్యూ ఇన్స్పెక్టరు అయిన శ్రీ బి.పి. జయచంద్ర గారికి వి.యల్.టి. పన్ను విధించుటలో నిర్లక్ష్యము వహించినందులకుగాను ఎ.పి.సి.సి.ఎ. రూల్సు 1991 ప్రకారము చార్జి మెమోను ది.30-11-2013న ఇవ్వటమైనది.

3. శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు ఇచ్చిన సంజాయిషీపై అసిస్టెంటు సిటీప్లానరు- 1 గారిని ఎంక్వైయిరీ ఆఫీసరుగా నియమించి విచారణ జరుపగా సదరు అభియోగములు నిజమని నిర్ధారించియున్నారు.

4. ఎంక్వైయిరీ ఆఫీసరు గారి రిపోర్టు ప్రకారము శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు గారికి ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయుచూ ది.17-01-2015న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

5. విజయవాడ నగరములో ఖాళీస్థలములకు పన్ను విధించి, వసూలు చేయటమన్నది రెవిన్యూ ఇన్స్పెక్టరు గారి ప్రధమ కర్తవ్యము. శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేసిన కాలములో సదరు ఖాళీ స్థలములకు సకాలములో పన్ను విధించకపోవుట బాధ్యతారాహిత్యముగా కనిపించుచున్నది. విధి నిర్వహణలో నిర్లక్ష్యముగా వ్యవహరించి, నగరపాలక సంస్థకు ఆర్ధికముగా నష్టము కలిగించినందున, అతనికి విధించిన శిక్ష సరియైనదనియూ,

6. శ్రీ బి.పి.జయచంద్ర, జూనియర్ అసిస్టెంటు గారు తన అర్జీలో సదరు ఖాళీ స్థలమునకు ది.01-04-2013 నుండి వి.యల్.టి. పన్ను విధించిడమైనదనియూ, తాను డిసెంబరు 2015లో పదవీ విరమణ చేయుచున్నందున సదరు శిక్ష వలన తనకు శాశ్వత నష్టము కలుగుతుందని కావున తనకు విధించిన శిక్షను (ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై) మానవతా ధృక్పధముతో రద్దుచేయవలసినదిగా కోరినారు.

7. కనుక ఎ.పి.సి.సి.ఎ. రూల్సు 1991 ప్రకారము ఆఫీసు వారు విధించిన శిక్షను (ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై) నిలుపుదల కొరకు దాఖలు చేసిన అప్పీలును మరియు శ్రీ బి.పి. జయచంద్ర, జూనియర్ అసిస్టెంటు గారికి విధించిన శిక్షను రద్దు పరచు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C24-121377/2015).
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.249, తేది: 03-11-2015 నందు వాయిదా వేయడమైనది)

4/334- శ్రీమతి కలపాల కృష్ణ మాధవి, SGT, రేపల్లె మున్సిపాలిటీ ఆంధ్రరత్న మునిసిపల్ ప్రాధమికోన్నత పాఠశాల నందు పనిచేయుచూ విజయవాడ నగరపాలక సంస్థకు వారి భర్త శ్రీ ఎన్. బాబూరావు, విజయవాడ దగ్గరలో ఇబ్రహీంపట్నంలో ఒక ప్రైవేటు స్కూల్‌లో పనిచేయుచున్నారని, వారి అత్త మామలు గుండె జబ్బుతో బాధపడుచున్నారని వారికి తమ సేవలు అవసరమని అందుపై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు నిరభ్యంతర సర్టిఫికెట్ కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో SGT Post ఖాళీ వున్నది. తదుపరి శ్రీమతి కలపాల కృష్ణ మాధవి, SGT, రేపల్లె మునిసిపాలిటీ ఆంధ్రరత్న మునిసిపల్ ప్రాధమికోన్నత పాఠశాల నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీపై వచ్చుటకు నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయు విషయమై వ్రాయబడిన ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.కె2-130279/2015).
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.322, తేది: 03-11-2015 నందు వాయిదా వేయడమైనది)

5/335- శ్రీమతి ఎస్.సుహాసిని, ఎస్.ఎ. (సోషల్) ఎస్.కె.ఆర్.ఎమ్.ఆర్.ఎమ్.సి.హెచ్. ఉన్నత పాఠశాల, ఎస్.ఎ. (సోషల్) గా పనిచేయుచూ తన కుటంబ పరిస్థితుల దృష్ట్యా ది.29-2-2016 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు వారు ది.19-10-2015 న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణ విషయమై మరియొక్క సారి ఆలోచించి నిర్ణయము తీసుకోవలసినదిగా కోరగా ది.28-11-2015 వ తేదీ గల ఆమె లేఖలో శ్రీమతి ఎస్.సుహాసిని, ఎస్.ఎ. (సోషల్) గారు తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు కుటుంబ సభ్యులతో పునరాలోచన చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకున్న కారణముగా తనని స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కనుక శ్రీమతి ఎస్.సుహాసిని, ఎస్.ఎ. (సోషల్) గారిని ది.29-2-2016 న ఆమె యొక్క అభ్యర్ధనను పరిగణనలోనికి తీసుకొని ఆమెను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.K3-135953/15)

6/336- ఎమ్.కె.బేగ్ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ నందు ఎస్.జి.టి. గా పనిచేయుచున్న శ్రీమతి ఎస్.కె. మహబూబి, వారి భర్త. శ్రీ ఎమ్.చాంద్‌బాషా అనారోగ్య కారణంగా కర్నూల్ జిల్లా నందు వైద్యం పొందుచున్నందు వలన G.O.Ms.No.932, dt.19-8-2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్పౌస్ కేస్ పై వారి సర్వీసును మునిసిపల్ కార్పోరేషన్ కర్నూల్ జిల్లాకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయమై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-143059/15)

7/337- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సి.వి.ఆర్.జి.యం.సి. హైస్కూలు నందు కంప్యూటర్లు మరియు విలువైన వస్తువులు ఉన్నందున వాటి భద్రత కొరకు అవుట్ సోర్సింగ్ పై వాచ్‌మేన్‌ను నియమించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించిన శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ డివిజన్ కార్పోరేటర్ వారి ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా కోరుచూ తీర్మానించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.644, తేది:09-02-2015ను చదవడమైనది.

అందుపై సి.వి.ఆర్.జి.యం.సి. హైస్కూలు భద్రత దృష్ట్యా ఒక రెగ్యులర్ వాచ్‌మేన్‌ను ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్‌సి.సి24-158039/2014, తేది:12-12-2015 ద్వారా నైట్ వాచ్‌మేన్‌గా నియమించడమైనది.

కావున సమాచారము నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది.

(ఆర్‌సి.సి2-149792/2015)

8/338- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్, హైదరాబాదు నందు వాదించుటకుగాను శ్రీ రాటకొండ సుధీర్, అడ్వకేటును స్టాండింగ్ కౌన్సిలుగా 3 సంవత్సరముల కాలము నియమించుచూ జి.ఓ.ఆర్.టి.నెం.359 లా (జి) డిపార్టుమెంటు, తేది: 21-12-2015 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసినారు.

ఛార్జీ తీసుకొనిన నాటి నుండి 3 సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచుట ఏది ముందయితే అప్పటివరకు నియమించినారు. జి.ఓ.ఆర్.టి.నెం.798, తేది: 2-5-07 ప్రకారము అడ్వకేటు ఫీజులు చెల్లించవలసియున్నది.

జి.ఓ.ఆర్.టి.నెం.359 లా (జి) డిపార్టుమెంటు, తేది: 21-12-2015 తేదీ గల ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(L3-160009/15)

9/339- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్మార్ట్ నగరాల అమలు యొక్క సాధ్యాసాధ్యాలను పరిశీలించుటకు గాను ఇన్‌ఫర్‌మేషన్ ద్వారా బెంగుళూరుకు చెందిన ప్రముఖ హార్డ్‌వేర్ మరియు నెట్ వర్కింగ్ ప్రొవైడర్ అయిన M/s. సిస్కో టెక్నాలజీ వారితో సంప్రదింపులు జరిపి విజయవాడ నగరంలోని బందరురోడ్డు ఏరియాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయటం జరిగింది. ఆ ప్రాజెక్టుకు **"గోల్డెన్ మైల్ ప్రాజెక్ట్"** గా నామకరణం చేయటం జరిగింది.

ఈ విషయము Lr.No.2653/Golden Mole/VMC Smart city/2015, dt:27-11-2015 మరియు G.O.Rt.No.647 of M.A.&U.D. Department, dt: 03-10-2015 ద్వారా నగరపాలక సంస్థకు తెలియచేసినారు.

ఈ ప్రాజెక్ట్ నందు క్రింద తెలిపిన పనులు చేపట్టబడును.

1. సిటీ పోర్టల్ డెవలప్‌మెంట్ చేయు నిమిత్తం - రూ.20.00 లక్షలు
2. బందరు రోడ్డు నందు (బెంజిసర్కిల్ నుండి సబ్ కలక్టర్ కార్యాలయం వరకు) L.E.D లైట్స్ ఏర్పాటు చేయుటకుగాను రూ. 42.00 లక్షలు

సదరు సంస్థ ఈ ప్రాజెక్ట్‌నకు సంబంధించిన సవివరమయిన ప్లాన్‌ను ప్రభుత్వమునకు సమర్పించుట జరిగినది. ఈ ఒప్పందంలో M/s. సిస్కో (CISCO) సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దానికి ఈ సెంట్రిక్ (e-Centric) సంస్థ సహాయ సహకారాలు అందిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు రూ.7.91 కోట్ల రూపాయలు. ఈ ప్రాజెక్ట్ పై యాజమాన్యం విజయవాడ నగరపాలక సంస్థకు ఇవ్వటం జరిగింది.

1. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో M/s. సిస్కో సంస్థ దాని వాటాగా రూ.3.81 కోట్ల ఖర్చు చేస్తుంది.
2. విజయవాడ నగరపాలక సంస్థ రూ.62.00 లక్షల రూపాయలు వెచ్చించవలసి వస్తుంది.
3. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు యొక్క వాటా రూ.3.00 కోట్లను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల డెవలప్‌మెంట్ కార్పోరేషన్ భరిస్తుంది.
4. ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్ సంస్థ రూ.48.00 లక్షలు సమకూరుస్తుంది.

ఈ ప్రాజెక్ట్ మొత్తానికి మేనేజింగ్ డైరక్టర్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించుట జరిగింది.

ఈ విషయముపై కౌన్సిల్ వారి ఆమోదం మరియు నగరపాలక సంస్థ వాటా మొత్తం రూ.62.00 లక్షలు రూపాయలు జనరల్ ఫండ్స్ నుండి కేటాయించుటకుగాను ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది. (Rc.Voice/158989/2015)

10/340- విజయవాడ నగరం రాజధాని పరిసర ప్రాంతాలలో ఉండటం వలన నగరం విస్తీర్ణం పెరుగుతున్న దృష్ట్యా వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్నవి. ప్రస్తుతం ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పారిశుద్ధ్య పనుల మీద దృష్టిని ఉంచుటకు మాత్రమే సాధ్యపడుతున్నది. వ్యాపార కార్యకలాపాలను క్రమబద్ధీకరించుటకు D&O ట్రేడ్ లైసెన్సులు క్రొత్తవాటికి జారీ చేయుట మరియు లైసెన్స్ రుసుముల వసూలుకు ప్రత్యేక దృష్టిని పెట్టలేకపోవుచున్నారు. హైదరాబాద్ నగరపాలక సంస్థలో ప్రత్యేకంగా D&O ట్రేడ్ లైసెన్సుల విషయంలో లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ పోస్టులు కలవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.780, dt.20-11-2008 నందు లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ పోస్టులకు కావలసిన అర్హతలు ఈ దిగువన చూపడమైనది.

| **పోస్ట్** | **అర్హతలు** | **మెథడ్ ఆఫ్ అపాయింట్‌మెంట్** | **అపాయింటింగ్ అథారిటీ** |
|---|---|---|---|
| లైసెన్స్ ఆఫీసరు | భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన యూనివర్శిటీ, సెంట్రల్ యాక్ట్ లేదా ప్రొవిన్షియల్ యాక్ట్ లేదా స్టేట్ యాక్ట్ లేదా యూనివర్శిటీ గ్రాంట్ కమీషన్‌చే గుర్తింపబడిన సంస్థ ద్వారా బ్యాచులర్ ఆఫ్ డిగ్రీ పొంది యుండవలెను మరియు అకౌంట్స్ టెస్ట్ ఫర్ లోకల్ బాడీస్ పేపర్-1 & 2 ఉత్తీర్ణులై ఉండవలెను. | అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ పోస్ట్ నుండి ప్రమోషన్‌పై నియమించవలసి వున్నది. | గవర్నమెంటు |
| అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసరు | భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన యూనివర్శిటీ, సెంట్రల్ యాక్ట్ లేదా ప్రొవిన్షియల్ యాక్ట్ లేదా స్టేట్ యాక్ట్ లేదా యూనివర్శిటీ గ్రాంట్ కమీషన్‌చే గుర్తింపబడిన సంస్థ ద్వారా బ్యాచులర్ ఆఫ్ డిగ్రీ పొంది యుండవలెను మరియు అకౌంట్స్ టెస్ట్ ఫర్ లోకల్ బాడీస్ పేపర్-1 & 2 ఉత్తీర్ణులై ఉండవలెను. | శానిటరీ సూపర్‌వైజర్ లేదా G.O.Ms.No.546 Health, dt.16-6-1975 ప్రకారం శానిటరీ సూపర్‌వైజర్‌గా రీడిజిగ్నటెడ్ చేయబడిన పోస్టుల నుండి ప్రమోషన్‌పై నియమించవలసి ఉన్నది. | గవర్నమెంటు |

కావున విజయవాడ నగరపాలక సంస్థకు కూడా పై అర్హతలతో ఒక్కొక్క సర్కిల్‌కు ఒక్కొక్క లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ పోస్టుల చొప్పున 3 లైసెన్స్ ఆఫీసర్ మరియు 3 అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ పోస్టుల మంజూరుకు ప్రభుత్వం వారిని కోరుటకు కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(F9-153302/2015)

11/341- శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ డివిజను కార్పోరేటరు గారు ది.2-5-2015 న గల ప్రతిపాదన నందు వెహికల్ డిపోలో అటెండరుగా పనిచేయుచున్న శ్రీ మద్దూరి రత్నం 20 సం.ల నుండి పని చేయుచున్నాడనియూ, అతని ఆరోగ్య పరిస్థితి బాగాలేక విధులకు వెళ్లలేదనియూ,

అతనిని మరల ఉద్యోగంలో చేర్చుకొనవలసినదిగా కోరిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా చేసిన కౌన్సిల్ వారి తీర్మానం నెం.69, తేది: 7-5-2015న చదవడమైనది.

శ్రీ మద్దూరి రత్నం, రోడ్ గ్యాంగ్ మజ్దూరు అసిస్టెంట్ ఇంజనీరు-1 (నీటి సరఫరా) విభాగంలో పనిచేయుచున్న కాలావధిలో పలుమార్లు విధులకు ఎటువంటి ముందుస్తు అనుమతి లేకుండా గైరు హాజరు అయినందున వారిపై దోషారోపణ చేయుచూ చార్జి మెమో జారీచేయటమైనదనియూ, తదుపరి వారి సంజాయిషీ అందిన పిదప ది.1-1-2012 నుండి వెహికల్ డిపోలో క్రమశిక్షణా చర్యలకు లోబడి విధులలో చేరుటకు అనుమతించడమైనదనియూ, వారిపై మోపబడిన దోషారోపణలపై విచారణ జరుపు నిమిత్తం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, విజయవాడ నగరపాలక సంస్థ వారిని విచారణాధికారిగా నియమించగా, వారు విచారణ జరిపి సదరు ఉద్యోగి విధులకు గైరు హాజరు అగుటను అలవాటుగా చేసుకున్నాడనియూ, విచారణలో తనపై మోపబడిన ఆరోపణలను అంగీకరించినాడనియూ, మరల అతను ది.1-4-2012 నుండి గైరు హాజరులో కొనసాగుచున్నాడని తెలుపుతూ నివేదిక సమర్పించినారనియూ, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసుల (CCA) రూల్స్ 1991 లో నిర్దేశించిన ప్రకారం విచారణ నివేదికను సదరు ఉద్యోగికి అందచేస్తూ సదరు నివేదికపై వారికి ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలియచేయవలసినదిగా ఆదేశిస్తూ ది.25-9-2015న జారీ చేసిన నోటీసును అతను ది.30-9-2015న అందుకున్నప్పటికినీ విచారణ నివేదికపై ఎటువంటి అభ్యంతరములను ఆఫీసుకు సమర్పించియుండలేదు.

అందుపై శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ డివిజన్ కార్పోరేటర్ గారి ప్రతిపాదనపై తగు నిర్ణయము తీసుకొను నిమిత్తం పై తెలిపిన సమాచారమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.C4-114238/2010)

12/342- విజయవాడ నగరమును సుందరీకరణ చేయుటలో భాగముగా నగరమునందు వివిధ ప్రదేశములలో ఏర్పాటు చేయబడిన హోర్డింగులు మరియు ప్రకటనల బోర్డులు మరియు బ్యానర్లను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయుటకుగాను స్ట్రీట్ ఫర్నిచర్ ప్రాజెక్టును చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థ మూడు పర్యాయములు టెండర్లను పిలుచుట జరిగినది. మొదటి సారిగా ఆర్.సి.జి1-163030/2015 ది.21-4-2015న ఆంధ్రజ్యోతి మరియు ది. హిందూ (నేషనల్ వైడ్‌గా) దిన పత్రికలలో టెండరు ప్రకటన ఇచ్చినదానికి ది.12-5-2015న DIMTS Limited, Delhi వారి నుండి కేవలము ఒక్క టెండరు మాత్రమే దాఖలు అయినది. సింగిల్ టెండరు వచ్చిన దరిమిలా మరల రెండవ పర్యాయము ది.26-5-2015న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఈ నాడు దినపత్రికలందు టెండరు ప్రకటన ఇచ్చినందున ది. 12-6-15న ఒక్క టెండరు మాత్రమే DIMTS Limited, Delhi వారి నుండి దాఖలు చేయబడినది.

సింగిల్ టెండర్ వచ్చినందున మరల మూడవ పర్యాయము ది. 22-6-2015న టెండరు ప్రకటనను నేషనల్ వైడ్ గా ఇచ్చిన దరిమిలా ది.30-6-2015న 1) DIMTS Limited, Delhi మరియు 2) CHUO SENKO Advertising India Pvt Ltd., A.M.Soft System, Mumbai కి చెందిన వారినుండి రెండు టెండర్లు దాఖలు చేయబడినవి.

కమీషనరుగారి ఆదేశముల ప్రకారము సదరు టెండర్లను ఇవాల్యుయేషన్ కమిటీ (Superintending Engineer-1, Addl.Commissioner(G), Examiner of Accounts, A.C.Projects, City Planner) వారి ముందుంచగా సదరు కమిటీవారు వారి సంస్థ యొక్క పనితీరును, అనుభవములను పనిచేయు ఉద్యోగుల యొక్క ప్రతిభను వారు పూర్తి చేసిన ప్రాజెక్టులను దృష్టిలో వుంచుకొని 1) DIMTS Limited, Delhi వారికి 65 మార్కులు, మరియు 2) CHUO SENKO Advertising India Pvt Ltd., A.M.Soft System, Mumbai వారికి 77 మార్కులు ఇచ్చియున్నారు.

కమిటీవారు ఇచ్చిన మార్కుల ప్రకారము పైన పేర్కొన్న రెండు సంస్థల వారు పొందిన స్కోరును పరిగణనలోనికి తీసుకొని ది. 6-9-2015 న గల కమీషనరు గారి ఆదేశముల ప్రకారము ఇవాల్యుయేషన్ కమిటీ వారి ఆధ్వర్యములో CHUO SENKO Advertising India Pvt Ltd.,

A.M.Soft System, Mumbai వారి ఫైనాన్షియల్ బిడ్డును తెరవగా టెండర్ అమౌంటును రూ.1,39,48,266/- గా పేర్కొనినారు.

సదరు CHUO SENKO Advertising India Pvt Ltd., A.M.Soft System, Mumbai వారి టెండరును ఆమోదిస్తూ లెటర్ ఆఫ్ యాక్సప్టెన్సును సదరు సంస్థకు ది.12-9-2015న పంపబడినది.

విజయవాడ నగరమును రాబోవు కృష్ణా పుష్కరములను, నగర సుందరీకరణను దృష్టిలో వుంచుకొని అంతర్జాతీయ ప్రమాణములతో నగరమును తీర్చిదిద్దుటకు త్వరితగతిని సదరు పనిని 44 వారములలో పూర్తి చేయుటకు టెండరును ఆమోదించుటకు మరియు అప్పగించుటకుగాను గౌరవ మేయరుగారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వచ్చిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి1-163030/10)

13/343- విజయవాడ నగరపాలక సంస్థ వారు నగరపాలక సంస్థ పరిధి నందు గల ఆస్తులకు (ఇళ్ళు మరియు ఖాళీ స్థలములు) సంబంధించి "Property Tax Management System for Municipal Corporation" Project on B.O.T పద్ధతి ప్రకారము "డ్రోన్ సర్వే" నిర్వహించవలసినదిగా M/s. PAGE UM Services PTE LTD, సింగపూర్ వారిని కోరటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ వారి యొక్క ప్రతిపాదనను M/s. PAGE UM Services PTE LTD, సింగపూర్ వారు అంగీకరించుచూ, తమ యొక్క అంగీకార పత్రమును విజయవాడ నగరపాలక సంస్థ వారికి ది.23-11-2015 న అధికారులకు పంపియున్నారు.

M/s. PAGE UM Services PTE LTD, సింగపూర్ వారు పై Project యొక్క విధి విధానమును తమ యొక్క అంగీకార పత్రము నందు క్రింది విధముగా తెలియజేసియున్నారు. (M/s. PAGE UM Services PTE LTD వారి అంగీకార పత్రము జత చేయడమైనది) మరియు సదరు "Property Tax Management System for Municipal Corporation" Project కు అగు అంచనా వివరములను ఈ క్రింది విధముగా తెలియజేసియున్నారు.

| Task | Unit cost in USD | Volume of work | Estimated value in USD $ | Estimated value in INR @68 Rs |
|---|---|---|---|---|
| Aerial Suvey 5 CM GSD-UAS for 80 Sq.Km | 350 | 80 Sq.Km | 28,000 | 19,04,000 |
| Ground Control Points (GCP) setup | 50 | 210 | 10,500 | 7,14,000 |
| Smart Measure and Geo-Tag | 2.2 | 60,000 | 1,32,000 | 89,76,000 |
| Geo-Database modeling and set-up | 22,150 | NA | 22,150 | 15,06,200 |
| Property Tax Management System | 5,17,000 | NA | 5,17,000 | 3,51,56,000 |
| Maintenance PA PTMS | 7,400 | 7,400 | 7,400 | 5,03,200 |
| IT insfrastructure | -- | -- | 1,07,700 | 73,23,600 |
| Total | | | 8,24,750 | 5,60,83,000 |

- Tax: Local taxes if any extra

విధి విధానములతో మరియు Project Cost తో కూడిన అంగీకార పత్రముపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A3-122978/2015)

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

14/344- భారతదేశంలో పేదరికం నిర్మూలనమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 1984 లో జాతీయ ఆహార భద్రతా చట్టాలను రూపొందించినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక బాధ్యతగా భారత ఆహార సంస్థ (FCI) లను ఏర్పాటు చేసి పౌర సరఫరా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర బియ్యం, గోధుమలు, పప్పు ధాన్యాలను, వంట నూనెలను, పేద ప్రజలకి సరసమైన ధరలకు అందించుచున్నవి. ఇటీవల

ప్రభుత్వం పేద ప్రజలకి సరఫరా చేసే బియ్యం, గోధుమలు లెవీ సేకరణ లక్ష్యాలను 75% నుండి నేడు 25% నకు తగ్గించుటకు పాత ఉత్తర్వులకు సవరణ జారీ చేసినది. దీనివలన ప్రజా పంపిణీ వ్యవస్థకు తీవ్ర సంక్షోభం ఏర్పడి, పేద ప్రజలు బహిరంగ మార్కెట్ ధరలతో ఆహార ధాన్యాలను కొనుగోలు చేయలేక పోషకాహార లోపం ఏర్పడి అనారోగ్యమునకు గురిఅవుతారు.

కావున కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం భారత ఆహార సంస్థ (FCI) ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్ధవంతంగా నిర్వహించడానికి బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు లెవీ సేకరణ లక్ష్యాలను 75% సవరించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

15/345- విజయవాడ నగరంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛను లబ్దిదారుల పింఛన్లు వివిధ బ్యాంకు ఎకౌంట్స్‌నకు జమ చేయబడినవి. కానీ బ్యాంకు నందు సర్వర్లు పని చేయకపోవడం, తదితర కారణాల వలన బ్యాంకునకు జమ చేయబడిన పింఛన్లు లబ్దిదారులకి అందడం లేదు. అలాగే కొంతమంది వృద్ధులు మరియు అనారోగ్య కారణంగా మంచంపై నుండి కదలలేని పింఛనుదారులు పింఛన్లు బ్యాంకునకు వెళ్లి డబ్బులు తీసుకొనలేనివారు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున నగరంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల లబ్దిదారుల ఇబ్బందుల పరిష్కారానికై తగు సూచనలు, మార్గదర్శకాలు రూపొందించి అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఎమ్‌డి. ఫాతుల్లా, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

16/346- విజయవాడ కనకదుర్గమ్మ గుడి వద్ద నిర్మాణం జరుగుతున్న ఫ్లై-ఓవర్ బ్రిడ్జికి మాజీ రాష్ట్రపతి భారత రత్న ప్రముఖ శాస్త్రవేత్త అయిన శ్రీ అబ్దుల్ కలామ్ గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి షేక్ సహేరా బాను, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

17/347- 6వ డివిజను కొండ ప్రాంతాలైన మాచవరం కొండ ప్రాంతం, మారుతీనగర్ కొండ ప్రాంతం, బ్రహ్మానందరెడ్డి కొండ ప్రాంతం, భగత్‌సింగ్‌నగర్ కొండ ప్రాంతం మరియు శ్రీలంక కొండ ప్రాంతాలలో వీధి దీపాలు లేక దారి కనిపించక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. ఈ ప్రాంతాలలో త్వరితగతిన దీపాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

18/348- నగరపాలక సంస్థ, విజయవాడ నందు పబ్లిక్ హెల్త్ సెక్షనులో వైద్య సేవలపై సరి అయిన గణాంకాలు సేకరించడంలో వెనుకబడి ఉన్నాము. దీనివలన ప్రజలకు వైద్య సేవలు పూర్తిగా అందుట లేదు. ఎందువలన అనగా ముందస్తు ప్రణాళికలు లేకపోవడము. ఉదా: 0-5 సంవత్సరములు పిల్లలు ప్రభుత్వ గణాంకాల ప్రకారము నూటికి 6 శాతం ఉన్నట్లుగా గణాంకాలు తెలియచేయుచున్నాయి.

ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా తీసుకొనుచున్న హెల్త్ ప్రోగ్రామ్స్ ద్వారా విజయవాడ నగర ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందుట లేదు. వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించు కార్యక్రమములను అమలుచేయుటలో విజయవాడ నగరపాలక సంస్థ చాలా వెనుకబడి ఉన్నది మరియు రాబోయే సంవత్సరములో కృష్ణా పుష్కరములు వచ్చుచున్నవి. పుష్కరముల పై ముందస్తు ప్రణాళికలు తయారు చేయుటకు ఒక గణాంకాధికారి కావలసి ఉన్నది. గతములో జరిగిన గోదావరి పుష్కరములకు రాజమండ్రి నగరపాలక సంస్థలో ఒక గణాంకాధికారి వారిని నియమించడమైనది. అందువలన పుష్కరములకు వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించుటకు పక్కా ప్రణాళికలు తయారు చేసి అమలు చేయుట సులభతరమైనది. విజయవాడ నగరపాలక సంస్థకు కూడా గతములో ఉన్నటువంటి స్టాటిస్టికల్ ఆఫీసరు (గణాంకాధికారి) పోస్టును త్వరితగతిన భర్తీ చేయవలసినదిగా కోరడమైనది.

కావున పై విషయములు దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన గతములో నగరపాలక సంస్థలో ఉన్న గణాంకాధికారి పోస్టును పునరుద్ధరించుటకు వైద్య ఆరోగ్య శాఖ వారికి లేఖ వ్రాయవలసినదిగా కమీషనరుగారిని కోరుచూ మరియు కౌన్సిలు ఆమోదము కొరకు ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

19/349- 4వ డివిజన్ పరిధిలో డంపర్ బిన్‌లు పెట్టడానికి సరైన చోటు లేదు. నివాసాల మధ్య ఏర్పాటు చేయవలసి వస్తుంది; అందువలన ప్రజలు మా ఇంటి వద్ద వద్దు, ఈ దుర్వాసన భరించలేము, చిన్న పిల్లలు ఉన్నారు, వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది; అంతేకాకుండా కుక్కలు డంపర్‌బిన్‌లలోకి వెళ్లి చెత్తను రోడ్లపైకి లాగేస్తున్నాయి. రోడ్లన్నీ పాడైపోతున్నాయి, ఈ వాసన భరించలేమని ప్రజలు కోరుతున్నారు. డంపర్ బిన్‌లు డివిజన్‌కి దూరంగా ఉండటం వలన శానిటేషన్ సరిగా జరగడం లేదు. ఈ రిక్షా బండ్లు తీసుకొని డంపర్ బిన్‌లో వేసి మరలా రావడానికి చాలా సమయం పడుతున్నది. దీనివలన శానిటేషన్ పూర్తిగా జరగడం లేదు. అంతేకాకుండా మా డివిజన్ కొండ ప్రాంతములో ఉన్నది. కావున ఈ డంపర్ బిన్‌లను అందరికీ అందబాటులో ఉంచి ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

20/350- 4వ డివిజన్ పరిధిలో వాటర్ ప్రాబ్లమ్ విపరీతంగా ఉన్నది. ప్రజలకు త్రాగునీరు అందడం లేదు. బెల్లెపొంనగర్, కుమ్మరిబజార్, గుణదల చర్చి ప్రక్కన వెల్డింగ్ షాపు వెనుక, అంబేద్కర్ బొమ్మ దగ్గర, చెరుకూరి సత్యం గారి సందు ఈ ప్రాంతాలలో వాటర్ ప్రాబ్లమ్ విపరీతంగా ఉన్నది. కొండప్రాంతాలలో నివసించే ప్రజలకు 4 రోజులకు ఒకసారి ఒక అరగంట మాత్రమే వాటర్ వదులుతున్నారని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇదివరకు రెండు పూటలా వాటర్ వచ్చేది. ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజూ మాకు ఈ వాటర్ సమస్య తీవ్రంగా ఉన్నది. కొండప్రాంతాలలో నివసించే ప్రజలకు కనీసం బోరింగ్ పంపులు ఏర్పాటు చేయవలెను. బెల్లెపొంనగర్‌లో (కొండపైన) - 2, చెరుకూరి సత్యం సందు (కొండపైన) -1, కుమ్మరిబజార్‌లో - 2, అంబేద్కర్ వీధిలో - 1, యారం వారి వీధి (కొండపైన) -1 ఈ ప్రదేశాలలో బోరింగ్‌లు ఏర్పాటు చేసి, ప్రజలకు రెండు పూటల మంచినీరు అందచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

21/351- 28వ డివిజన్‌లో చర్చి సెంటర్‌లో యు.జి.డి. కి సంబంధించిన మెయిన్ సంప్ కలదు. దానికి పై ఎత్తు భాగములో ప్రహరీ గోడ లేనందువలన సంప్‌నకు ఎదురుగా వున్నటువంటి స్కూల్ పిల్లలు మరియు ప్రహరీ గోడ లేనందు వలన మెయిన్ సంప్‌నకు దగ్గరలో గల శ్రీ కృష్ణ మందిరం రోడ్డులో గల ప్రజలు భయ భ్రాంతులకు గురియగుచున్నారు. కావున, పై తెల్పిన సంప్‌నకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/352- 27, 28వ డివిజన్‌లలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మరియు భూమికి అర అడుగు ఎత్తులో డివైడర్ ఉండడం వలన ప్రజలు అటూ ఇటూ తిరుగుతూ ప్రమాదానికి గురి అవుతున్నారు. కావున, స్వాతి రోడ్డు (క్రాంబే రోడ్డు) అనగా స్వాతి థియేటర్ దగ్గర నుండి శివాలయం స్ట్రీట్ వరకు డివైడర్ కట్టవలెనని మరియు శివాలయం సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలి అవడం వలన సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

23/353- 42వ డివిజన్‌లోని రాజగోపాలాచారి మార్కెట్ పూర్తిగా శిధిలావస్థకు వచ్చి పడిపోవుటకు సిద్ధముగా వున్నది. కావున, దాని స్థానములో డబుల్ సెల్లార్ మరియు అయిదు అంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్ కట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

24/354- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపితంగా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలలో పారిశుద్ధ్య పనులు ప్రాంతాల వారీ ప్యాకేజీలుగా విభజించి ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా యంత్రాలతో పనిచేయించుటకు మరియు కార్మికుల నియామకం ప్రైవేటీకరణ ద్వారా, కాంట్రాక్టు పద్దతి ద్వారా నియమించుకోవాలని విడుదల చేయబడిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.279, తేది: 31-12-2015 ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దుపరచాలని కోరుచూ ప్రతిపాదించడమైనది. అదే విధంగా విజయవాడ నగరపాలక సంస్థలో గత 12 సంవత్సరముల నుండి దళిత, గిరిజన నిరుపేద వర్గాలకి చెందిన పేద కార్మికులు, పారిశుద్ధ్య పనులు నిర్వహించుచూ జీవనోపాధి పొందుచున్నారు. అలాంటి నిరుపేదల జీవనోపాధికి నష్టం కల్గించుచూ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్లతో యాంత్రీకరణ చేయడం ద్వారా కార్మికులు తీవ్ర అన్యాయమునకు గురిఅవుతారు.

కావున, రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్. నెం.279ను వెంటనే రద్దుపరచి, విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతం కొనసాగుచున్న పారిశుద్ధ్య కార్మికుల ద్వారానే పారిశుద్ధ్య పనులు నిర్వహించునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

25/355- 26వ డివిజన్ నందు హైదరాబాదు హై వే రోడ్డు నుండి కన్యకా పరమేశ్వరీ అడ్డరోడ్డు వరకు ఉన్న ఏరియాకు ప్రజలందరు కలసి "తూనుగుంట్ల వెంకటరత్నం" కాలనీగా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నారు. కావున వారి కోరిక మేరకు కాలనీ పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది. డోరు నెంబరు 1-3/18-32 ఆ కాలనీ మొత్తానికి ఒక్కటే ఉంది. దానిని మార్చి సీరియల్‌వారీగా డోరు నెంబర్లు కూడా వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

26/356- నగరంలోని అన్ని ప్రాంతాలలో గల సందులకు, వీధులకు మరియు పెద్ద రోడ్లకు ఇప్పటికీ పేర్ల బోర్డులు లేవు. కావున విజయవాడ నగరం దినదినాభివృద్ధి అవుతున్నది కాబట్టి స్థానికులకు, క్రొత్తవారికి, ప్రజలకు అన్ని విషయాలలో ఇబ్బందిలేకుండా నగరంలోని అన్ని ఏరియాలవారీగా గల సందులకు సందుల పేర్లు మరియు స్టార్టింగ్ డోరు నెంబరు మరియు ఎండింగ్ డోరు నెంబరు వేస్తూ ఇవన్నీ కూడా కార్పోరేషన్ నందు కౌన్సిల్ తీర్మానం అయిన వీధిపేర్లు మాత్రమే పెట్టవలసినదిగా కోరుచున్నాను. కొంతమంది వీధి పేర్లు వారికి ఇష్టం వచ్చినట్లు పెడుతున్నారు. కావున వారిని దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్ నందు ఆమోదించినవి మాత్రమే వీధి పేర్ల బోర్డులు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/357- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగు డిపార్టుమెంటు వారు ఏ పని చేసినా, వారు చేసిన వర్కులను ఆ వీధి చివర బోర్డుగా ఏర్పాటు చేయమని గతంలో కౌన్సిల్ నందు తెలిపినా కూడా వారు ఆ బోర్డులను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. కావున వాటిని యికనైనా వర్కు బోర్డులు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

28/358- 27వ డివిజన్‌లోని కరకట్ట సౌత్ రోడ్డు పున్నమి హోటల్ నుండి బోబురి కమ్యూనిటీ హాలు వరకు గల రోడ్లకు సి.సి. రోడ్లు మరియు సైడు డ్రయిన్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

29/359- 27వ డివిజన్ నందు గల డాల్ఫిన్ బార్ రోడ్డును సి.సి. రోడ్డుగా వేయవలసినదిగా మరియు అక్కడి ప్రజలు డ్రయిన్లు లేక ఇబ్బంది పడుతున్నారు. కావున డ్రయిన్లను కూడా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

30/360- దుర్గా అగ్రహారం నందు ముస్లిమ్స్‌కి సంబంధించిన స్మశానవాటికలో ప్రహరీగోడ ఎత్తు పెంచి లోపల ఉన్న పిచ్చి మొక్కలను కొట్టించి వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

31/361- ఐనఓలు వారి వీధిలో (సీతారాంపురం) సిమెంటు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/362- కార్మికపురంలోని కో-ఆపరేటివ్ బ్యాంక్ గార్లపాటి వారి వీధి మరియు రామస్వామి వీధులలో రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/363- గోగా వారి వీధి (అరండల్‌పేట) లో కొత్తరోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/364- కుప్పా వారి వీధి (విజయ డైరీ ఎదురుగా) లో కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/365- కాజ వెంకటేశ్వరరావు వీధికి ఇరువైపులా కాలువలను నిర్మించి సిమెంటు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/366- నసరుల్లా ఖాన్ వీధి నందు కొత్త రోడ్డు వేయవలెను. CC రోడ్డు నిర్మించవలెను.

37/367- కార్మికపురం నందు "అమ్మవారి దేవాలయం" ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో (ఫంక్షన్ హాలు) కమ్యూనిటీ హాలు కావలెను. ఇచ్చట ఎక్కువ మంది దిగువ తరగతివారు నివసించుచున్నారు. ఈ యొక్క కార్యక్రమములో స్థానిక కార్పోరేటరు శ్రీమతి కోసూరు శైలజ గారి సొంత నిధులు 5 లక్షల రూపాయల వరకు ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేసినారు.

38/368- అరండల్‌పేట ఉర్దూ హైస్కూల్ నందు గల స్టేజీ మీద పై కప్పు లేనందున ప్రతి కార్యక్రమమునకు ఇబ్బంది కలుగుచున్నది. కావున వెంటనే స్థానిక కార్పోరేటర్ గారి సొంత నిధులతో నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/369- నంబూరి వారి వీధిలో ఉన్నటువంటి (కోసూరు వారి వీధి) నివాసితుల ఆక్రమణలను తొలగించి సరిచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పిరియా జగదాంబ, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

40/370- 55వ డివిజన్‌లో కనకదుర్గానగర్, ఆంధ్రప్రభ కాలనీ, ఆంధ్రపత్రిక కాలనీ, వశిష్ట కాలనీ, తోటవారి వీధి ఏరియాలలో దాదాపు 3000 నుండి 4000 మంది జనాభా నివసిస్తున్నారు. ఒక కల్యాణ మండపం గానీ, ఒక కమ్యూనిటీ హాలు గానీ లేక ఏదైనా కార్యక్రమం మరియు వివాహాలు జరిగినపుడు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కనుక కల్యాణ మండపం గానీ కమ్యూనిటీ హాలు గానీ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

41/371- వశిష్టకాలనీ వినాయకుడి గుడి దగ్గరలో 50 కుటుంబాలు నివసిస్తున్నారు. అక్కడ సరైన రోడ్లు లేక సైడు డ్రైను లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ళలోనికి పాములు చేరుతున్నాయి. కనుక ప్రజలకు ఇబ్బంది లేకుండా మూడు మట్టి రోడ్లను సి.సి. రోడ్లుగా మార్చవలసినదిగా ప్రతిపాదించడమైనది. ఆ ఏరియాలో కరంటు స్తంభాలు లేవు. కరంటు సంభాలు, లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

42/372- 2వ డివిజను మధ్య నుండి ప్రవహిస్తున్న పంటకాలువ, డ్రైను, గుంటతిప్ప డ్రైను మరియు పుల్లేరు డ్రైన్ల యొక్క లెవెల్స్ సరిచేసి నీరు నిల్వ లేకుండా చేసినట్లయితే దోమల బెడద తగ్గుతుంది. కాబట్టి మూడు డ్రైన్స్ సరిచేసి డివిజన్ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/373- శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సైడ్ డ్రైన్స్ కూడా లెవల్స్ సరిలేక నీరు నిల్వ ఉండిపోయి మురుగు తయారయ్యి దోమలు బాగా ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి బ్యాంక్ కాలనీలోని మెయిన్ రోడ్డు, వాటర్ ట్యాంక్ రోడ్డు కూడా లెవల్స్ సరిచేసి మురుగు నీరు బయటకు పోవునట్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

44/374- 2 వ డివిజను గుణదల హరిజనవాడ వద్ద పాడుబడిపోయిన కమ్యూనిటీ రీడింగ్ రూమ్ పడగొట్టినారు. అక్కడ పాడుబడిపోయిన బావి కూడా ఉంది. కావున దీనిని పూడ్చివేసి స్థానికుల కోరిక మేరకు అక్కడ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

45/375- ఆటోనగర్ APIIC కాలనీ వద్ద గమేళా బజారు వద్ద నివసిస్తున్న షుమారు 450 కుటుంబాల వారిని అక్కడినుండి తరలించి, వారికి తగిన పునరావాసం ఏర్పాటు చేయవలసినది. వీరు ఇక్కడ షుమారు 30 సం.ల నుండి రోడ్డును ఆక్రమించుకొని చిన్న చిన్న గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వీరికి కరంటు కానీ, త్రాగునీరు ఎలాంటి సౌకర్యాలు లేవు. వీరు మల మూత్ర విసర్జనలన్నీ రోడ్డు ప్రక్కనే చేయుట వలన APIIC కాలనీ వారు ఎక్కువగా బాధ పడుతున్నారు. కావున వీరిని వెంటనే ఇక్కడ నుండి తరలించవలసినదిగాను మరియు వీరికి వెంటనే గృహ సదుపాయమును కల్పించవలసినదిగాను ప్రతిపాదించడమైనది.

46/376- 2వ డివిజన్ గుణదల లోని ESI హాస్పటల్ వద్ద మెయిన్‌రోడ్డు ఏలూరురోడ్డు నుండి ESI హాస్పటల్ వరకు గల రోడ్డు చాలా వెడల్పుగా ఉన్నది. ఇక్కడ డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగ్ పెట్టినచో స్థానికులకు సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ ప్రస్తుతం రోడ్డుకు రెండువైపులా బస్సులు, లారీలు ఆపుకుని పార్కింగ్ స్థలముగా ఉపయోగించుకొనుచున్నారు. కాబట్టి ఈ రోడ్డు అన్యాక్రాంతం కాకుండా వెంటనే తగుచర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

47/377- 2వ డివిజన్ గురునానక్‌నగర్ నందు స్విమ్మింగ్‌పూల్, కొంత మేర పార్కు కలదు. పార్కులో మొక్కలు ఎండిపోయి పిల్లలు ఆడుకొను స్థలము కూడా పాడయిపోయి నిరుపయోగంగా ఉంది, స్విమ్మింగ్‌పూల్‌కి సంబంధించిన టాయిలెట్స్ పైన నీళ్ళ ట్యాంకులు రిపేరు చేయవలసియున్నది. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పార్కును అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

48/378- విజయవాడ నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, వివిధ నగరపాలక సంస్థ హాస్పటల్స్ నందు గత 10 సంవత్సరముల నుండి పనిచేస్తూ వైద్యసేవలు అందించుచున్న ANM వర్కర్లు మరియు వైద్య సిబ్బంది వేతనాలు సవరించుటకు నగరపాలక సంస్థ అధికారులు తగిన హామీ యిచ్చియున్నారు. కానీ వారి వేతనాలు సవరించబడనందువలన నిరసనగా వైద్యసేవలు చేయుటలేదు. దీనవలన నగర ప్రజలు ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.

కావున నగరపాలక సంస్థ అర్బన్ హెల్త్ సెంటర్ల ANM లు మరియు వైద్య సిబ్బందికి సంబంధించిన వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు నిర్ణయము చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

49/379- 31వ డివిజను కె.టి.రోడ్డు మెయిన్‌రోడ్డులో చిట్టినగర్ దగ్గర చిట్టి గారి పార్కు ఉన్నది. సదరు పార్కునకు మెయిన్ గేటు లేక అర్ధరాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుచున్నాయి. పార్కులో పిల్లల ఆట పరికరములు పాడయిపోయి పిల్లలు ఆడుకొనుటకు వీలు లేకుండా ఉన్నది. పార్కులో లైట్లు పాడయిపోయి రాత్రిపూట చీకటిగా ఉండుటవలన అసాంఘిక కార్యక్రమాలు జరుచుచున్నవి. కావున తమరు పై విషయములన్నీ పరిశీలించి పార్కునకు వాచ్‌మేన్, పార్కునకు మెయిన్‌గేటు, ఆటపరికరములను ఏర్పాటు చేసి పార్కును అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

50/380- 31వ డివిజను చిట్టినగర్ కుమ్మరి వీధిలో గుజ్జారి ఎల్లారావు మార్కెట్ సముదాయం కలదు. సదరు మార్కెట్‌లో డ్రైనేజి వ్యవస్థ, షాపులలో ఫ్లోరింగులు పోయి, నీటి సదుపాయం లేక పై కప్పు రేకులు విరిగిపోయి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నది. వినియోగదారులు మార్కెట్‌లోనికి రావటానికి కూడా యిబ్బంది పడుతున్నారు. డ్రైనేజీలో నీరు పారక, చేపల కంపుతో దుర్గంధము వ్యాపించుటవలన చుట్టుప్రక్కల ప్రజలు రోగాల బారిన పడుచున్నారు. మార్కెట్‌లో మరుగుదొడ్లు పూర్తిగా పాడయిపోయి ఉపయోగంలేకుండా ఉన్నవి. నేను కార్పోరేటర్ అయిన తరువాత 4 సార్లు కౌన్సిల్‌లో ప్రతిపాదన పంపడం జరిగినది. యిప్పటివరకు మార్కెట్ అభివృద్ధికి నోచుకోలేదు. కావున తమరు పై విషయములన్నీ పరిశీలించి గుజ్జారి ఎల్లారావు మార్కెట్‌ను అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

51/381- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన "మా యింటి మహాలక్ష్మి" పథకమును విజయవాడ నగరంలో ఉన్న అన్ని డివిజన్లలో అర్హులైన బాలికలందరికీ వర్తించునట్లు ఆ పథకమును అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/382- విజయవాడ నగరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల ద్వారా నగరపాలక సంస్థ నిర్వహించిన వివిధ సర్వేల ద్వారా స్వంత నివాస గృహాలు లేని నిరుపేద లబ్దిదారులందరికీ మరియు నగరంలో పూరిపాక, వివిధ ఖాళీ స్థలాలున్నప్పటికీ స్వంత నివాస గృహం ఏర్పాటులేని నిరుపేద లబ్దిదారులందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన "ఎన్.టి.ఆర్ స్వంత నివాస గృహం" ద్వారా స్వంత యింటి నిర్మాణమునకు ఋణ సదుపాయాలు కల్పించుటకు తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

53/383- 35వ డివిజన్‌లో బాగా పల్లపు ప్రాంతమైన గొల్లపాలెంగట్టు రోడ్డు ఏరియా నుండి కె.టి.రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం కొద్దిపాటి వర్షం కురిసిన ఈ ప్రాంతము అంతా చెఱువును తలపిస్తుంది. దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు రోడ్లు మరియు కాలువలు పల్లములో ఉండుటవలన వర్షాకాలము అనేక ఇబ్బందులు పడుచున్నారు.

కావున దయచేసి పీతల కనకయ్య వీధి మరియు రెండు ప్రక్కల కాలువలు బాగా మెరక లేపి సిమెంటు రోడ్డు మరియు మురుగు కాలువలు కట్టవలసినదిగా కోరుచున్నాను. ఈ వీధి మరియు కాలువలకు ఎస్టిమేషన్ వేసి ఉన్నది.

ది.9-2-2015 కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టినాను. రోడ్లు, డ్రైన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు.

54/384- 35వ డివిజన్‌లో బాగా పల్లపు ప్రాంతమైన గొల్లపాలెంగట్టు రోడ్డు ఏరియా నుండి కె.టి.రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం కొద్దిపాటి వర్షం కురిసిన ఈ ప్రాంతము అంతా చెఱువును తలపిస్తుంది. దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు రోడ్లు మరియు కాలువలు పల్లములో ఉండుటవలన వర్షాకాలము అనేక ఇబ్బందులు పడుచున్నారు.

కావున దయచేసి బంకా కామరాజు వీధి మరియు రెండు ప్రక్కల మురుగు కాలువలు బాగా మెరకలేపి సిమెంటు రోడ్డు మరియు మురుగు కాలువలు కట్టవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధి మరియు కాలువలకు ఎస్టిమేషన్ వేసి ఉన్నది. ది.9-2-2015 కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టినాను. రోడ్లు, డ్రైన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు.

55/385- 35వ డివిజన్‌లో బాగా పల్లపు ప్రాంతమైన గొల్లపాలెంగట్టు రోడ్డు ఏరియా నుండి కె.టి.రోడ్డు వరకు మధ్యలో ప్రాంతము కొద్దిపాటి వర్షం కురిసిన ఈ ప్రాంతము అంతా చెరువును తలపిస్తున్నది. దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు రోడ్డు మరియు కాలువలు పల్లములో ఉండుటవలన వర్షాకాలము అనేక ఇబ్బందులు పడుచున్నారు.

కావున దయచేసి గున్నాబత్తుల అచ్చయ్య వీధి మరియు రెండు ప్రక్కల మురుగు కాలువలు బాగా మెరకలేపి సిమెంటు రోడ్డు మరియు మురుగు కాలువలు కట్టవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధి మరియు కాలువలకు ఎస్టిమేషన్ వేసి ఉన్నది. ది.9-2-2015 కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టినాను. రోడ్లు, డ్రైన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు.

56/386- 35వ డివిజన్‌లో బాగా పల్లపు ప్రాంతమైన గొల్లపాలెంగట్టు రోడ్డు ఏరియా నుండి కె.టి.రోడ్డు వరకు మధ్యలో ప్రాంతము కొద్దిపాటి వర్షం కురిసిన ఈ ప్రాంతము అంతా చెరువును తలపిస్తున్నది. దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు రోడ్డు మరియు కాలువలు పల్లములో ఉండుటవలన వర్షాకాలము అనేక ఇబ్బందులు పడుచున్నారు.

కావున దయచేసి పరశురామ్ వీధి మరియు రెండు ప్రక్కల మురుగు కాలువలు బాగా మెరకలేపి సిమెంటు రోడ్డు మరియు మురుగు కాలువలు కట్టవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధి మరియు కాలువలకు ఎస్టిమేషన్ వేసి ఉన్నది. ది.9-2-2015 కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టినాను. రోడ్లు, డ్రైన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

57/387- 36వ డివిజన్ పరిధిలోని SNMC ఉర్దూ స్కూలులో స్లాబు పెచ్చులూడిపోయి కారుతోంది. స్కూలు గోడలు, కాంపౌండు వాల్ పగుళ్ళొచ్చి అధ్వాన్నంగా ఉన్నాయి. కావున ఈ స్కూలుకు తక్షణమే మరమ్మతులు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

58/388- 36వ డివిజన్‌లో మధిర వారి వీధిలో గతంలో పన్నుల వసూలు కేంద్రం ఉండేది. దానిని కొన్నేళ్ళ క్రితం ఖాళీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలం కబ్జాకు గురి అయ్యే పరిస్థితి ఉంది. కావున అక్కడే స్థానికుల సౌకర్యార్థం పన్నుల వసూలు కేంద్రం నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

59/389- 36వ డివిజన్‌లో కల్వర్టులు అన్నీ పూర్తిగా ధ్వంసమైపోయి, అధ్వాన్నంగా ఉన్నాయి. కావున తక్షణమే ఆయా కల్వర్టులను మరమ్మతులు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

60/390- 36వ డివిజన్ పరిధిలోని రెల్లి బజారులోని కొండ ప్రాంతంలో TSP వారి వీధి, కొత్త వాటర్ ట్యాంకు రోడ్డు, దుర్గగుడి రోడ్డు, రామాలయం వీధి, వినాయకుడి గుడి రోడ్డు తదితర ప్రాంతాలలో సైడు డ్రైన్లు, మెట్లు, రోడ్లు పాడైపోయాయి. SC ST సబ్ ప్లాన్ క్రింద ఎస్టిమేషన్లు కూడా వేసి అధికారుల ముందుంచడం జరిగింది. కావున ఆయా ప్రాంతాలలో సబ్ ప్లాన్ క్రింద నిధులు కేటాయించి బాగు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/391- చింతలమాలపల్లిలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాలు పూర్తిగా ధ్వంసమై స్థానికులకు ఇబ్బందికరంగా ఉంది. కావున ఈ కమ్యూనిటీ హాలు పనులను తక్షణమే ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/392- కమీషనర్ గారి డివిజన్ పర్యటనలో భాగంగా డివిజన్‌లోని రూపా బార్ ఎదురుగా నిరుపయోగంగా ఉన్న దొడ్లను తొలగించినారు. అత్యంత విలువైన ఈ స్థలంలో మన కార్పోరేషన్ వారు స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలును లేదా షాపులను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

63/393- విజయవాడ నగరంలోని వైన్ షాపులు, బారులకు నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే D&O Trade లైసెన్స్‌లను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

64/394- విజయవాడ నగరంలో 103 కౌంటర్ ద్వారా అర్జీలు దాఖలు చేసుకున్నటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/395- 14వ డివిజన్‌లో బాలానగర్ ప్రధాన అవుట్‌ఫాల్ డ్రైన్లు షుమారు 8 అడుగుల లోతులో ఉండటం వలన ప్రజలు వాటిని డస్ట్ బిన్స్‌గా ఉపయోగించటం వలన వ్యర్థాలు కుళ్ళి పరిసర ప్రాంతాలు అనారోగ్య వాతావరణంలోను తరచుగా డ్రైన్లలో పశువులు, కుక్కలుపడి చనిపోవుట, పాదచారులు కాళ్ళు విరగ్గొట్టుకొనుట జరుగుచున్నందున తక్షణం సదరు డ్రైన్లు బాటాలు ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

66/396- మేము నూతనముగా కార్పోరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి కౌన్సిల్ నందు 59 డివిజన్‌ల కార్పోరేటర్లు ఒక ప్రతిపాదన పెట్టివున్నారు. 59 డివిజన్‌లందు చెత్త తీసుకొనిపోవుటకు రిక్షాలు, తోపుడు బళ్ళ కోసం ప్రతిపాదన పెట్టివున్నారు. 250 రిక్షాలకు ఆర్డర్ ఇచ్చామని తెలియపరచినారు. గత సంవత్సరపు కాలముగా వాటి కోసం ఎదురు చూస్తున్నాము. ఇంత వరకు రిక్షాలు రాలేదు. కావున, వాటిని త్వరగా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

67/397- వించిపేట రామాలయం వీధిలో ర్యాంపు నిర్మాణం చేయాలి.

68/398- వించిపేట, కొప్పుల వారి వీధి, కర్ర శ్రీరాములు వీధి, ఇస్మాయిల్ వీధులలో పాడైపోయిన సైడు డ్రైన్లు బాగుచేయాలి.

69/399- ఫోర్‌మెన్ బంగ్లా మరియు వించిపేట చింతలమాలపల్లి కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/400- ఫోర్‌మెన్ బంగ్లా కొండ ప్రాంతంలో కొండ పై భాగంలో మెట్లు మరియు కొన్నిచోట్ల సైడు డ్రైన్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/401- 36వ డివిజన్‌లో కట్టా వారి వీధి, ఇమాం సాహెబ్ వీధి, అబ్దుల్ రెహమాన్ వీధి, మధిర వారి వీధి, కొప్పుల వారి వీధి, లక్ష్మయ్య వీధి, అబ్దుల్ రజాక్ వీధి, బడే సాహెబ్ వీధి రోడ్లను సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

72/402- నైజాం గేటు సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

73/403- విజయవాడ నగరం ప్రకాశం బ్యారేజ్ నుండి కృష్ణలంక రామలింగేశ్వర నగర్ స్క్యూ బ్రిడ్జి వరకు వున్న ఎన్.హెచ్.5 రోడ్డును 4 లైన్ల రోడ్డుగా అభివృద్ధిపరచుటకు చర్యలు చేపట్టి పనులు ప్రారంభించినారు. గతంలో ఈ NH5 రోడ్డుపై అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగడం నిత్యం మనం గమనిస్తున్నాము. షుమారు 2 లక్షల మంది ప్రజలు కృష్ణలంక నుండి వివిధ అవసరాల రీత్యా నగరంలోనికి రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్ సమస్యల వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. ప్రభుత్వం చేపట్టిన 4 లైన్ల రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఆ ప్రజలు రాకపోకలు సాగించుటకు నగరపాలక సంస్థ వెంటనే బస్టాండు వద్ద, ఫైర్ స్టేషన్ వద్ద, అమెరికన్ హాస్పటల్ వద్ద, నేతాజీ బ్రిడ్జి వద్ద, బాలాజీనగర్ స్టేట్ బ్యాంక్ వద్ద, రామలింగేశ్వరనగర్ స్క్యూ బ్రిడ్జి దగ్గర "సబ్ వే" ల నిర్మాణం పూర్తి చేయుటకు తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

74/404- 36వ డివిజనులో గల CSI స్కూల్ నిర్మాణం సగంలో ఆగిపోయింది. దానివలన పిల్లల చదువుకు ఆటంకం ఏర్పడినది. కావున త్వరితగతిన పూర్తి నిర్మాణం చేయవలసినదిగా కోరుచున్నాను. గతంలో ఈ బిల్డింగ్ నిర్మాణం పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి నిధులు (ACDP) ద్వారా చేపట్టి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టి ఉన్నారు. కావున

అక్కడ దళిత పేద విద్యార్థుల విద్యాబోధనకు ఆటంకం లేకుండా వెంటనే బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/405- 36వ డివిజను పరిధిలో గల CSI స్కూల్ కొత్తగా నిర్మాణం చేయుట జరిగింది. దానికి SC / ST సబ్-ప్లాన్ క్రింద కాంపౌండ్ వాల్, ఒక గేటు నిర్మాణమును పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో స్కూలు బిల్డింగ్ నిర్మాణం చేపట్టి నగరపాలక సంస్థ ద్వారా చేపట్టి యున్నారు. కావున వెంటనే గేటు, కాంపౌండు వాల్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

76/406- విజయవాడ నగరం కృష్ణలంక కనకదుర్గ వారధి నుండి రామలింగేశ్వరనగర్ స్క్రూ బ్రిడ్జి వరకు ఉన్న ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం NH రోడ్డును "4 way" రోడ్డుగా ఏర్పాటు చేయుచున్నందున పశువుల బ్రిడ్జి వద్ద, SBH బ్యాంకు ఎదుట, రామలింగేశ్వరనగర్ స్క్రూ బ్రిడ్జి దగ్గరలో 3 ప్రాంతాలలో 3 సబ్‌వేల నిర్మాణమునకు వెంటనే తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

77/407- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపితంగా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలలో పారిశుద్ధ్య పనులు ప్రాంతాల వారీ ప్యాకేజీలుగా విభజించి ప్రైవేట్ కాంట్రాక్టర్లు యంత్రాలతో లేక కార్మికులతో ప్రైవేటీకరణ కాంట్రాక్టు పద్ధతి ద్వారా నియమించి పనిచేయుటకు ది.31-12-2015 న రాష్ట్ర ప్రభుత్వంచే విడుదల చేయబడిన ఉత్తర్వులు G.O.Ms.No.279, dt.31-12-2015 ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు పరచాలని ప్రతిపాదించడమైనది. విజయవాడ నగరపాలక సంస్థలో గత 12 సం.ల నుండి దళిత నిరుపేద వర్గాల పేద కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించుచూ జీవిస్తున్నారు. అలాంటి నిరుపేద కుటుంబాల జీవనోపాధికి తీవ్ర అన్యాయం జరుగునట్లు ఈ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నందున ఈ G.O. ను రద్దుపరచి ప్రస్తుతం నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులను యధా పరిస్థితిగా కొనసాగించుటలో పాత పద్ధతి ద్వారానే పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొనసాగించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

78/408- కృష్ణలంక బస్టాండు నుండి కనకదుర్గ వారధి వరకు ఉన్న రోడ్డును "4 వే రోడ్డు" గా మార్పు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించుచున్నందున వెంటనే నేషనల్ హైవే రోడ్డునకు 3 ప్రాంతాలలో "సబ్-వే" ల నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

79/409- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం వ్యసనాలకు బానిసై పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఆర్ధిక ఇబ్బందులకు గురి అవుచున్నారు. కష్టించిన డబ్బు మొత్తం మద్యం వ్యసనాలకి ఖర్చు చేయడం వలన అనేక కుటుంబాల పిల్లలు, మహిళలు ఆహారం పొందలేక పస్తులతో కాలం గడుపుచున్నారు. చేసిన చిన్నచిన్న అప్పులకి కాల్‌మనీ వ్యాపారుల వడ్డీలతో ఉన్న ఆస్తుల్ని కోల్పోయి తీవ్ర అన్యాయమునకు గురి అవుచున్నారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మధ్య నిషేధమును ప్రకటించి అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

80/410- విజయవాడ నగరపాలక సంస్థ కృష్ణలంక 24వ డివిజన్ నందు ఉన్న అన్ని వీధుల సైడు డ్రైన్స్ సిల్ట్ చాలా పల్లంగా ఉండి మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. దీనివలన మురుగు పేరుకుపోయి దోమలు నిల్వ ఉండి అంటు వ్యాధులకు నిలయంగా మారినది.

కావున 24వ డివిజన్‌లో ఉన్న అన్ని వీధుల సైడు డ్రైన్లు సిల్ట్ అడుగుభాగం రైజింగ్ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వెణుతురుమిల్లి హరనాథ స్వామి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

81/411- 33వ డివిజనులోని నౌరంగం రోడ్డును ప్రజలందరు "పిడుగు బంగారమ్మ" సందు పేరుతో పిలుస్తున్నారు. కావున ప్రజల కోరిక మేరకు ఆ సందు పేరును కౌన్సిల్‌లో ఆమోదించుటకుగాను ప్రతిపాదించడమైనది. ఈ సందు పేరు పెట్టుటకు అక్కడి ప్రజలతో కూడా సంతకాలను సేకరించి జతపరచడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

82/412- 17వ డివిజనులో వై.వి.రావు హాస్పటల్ రోడ్డు నుండి కృష్ణలంక NH-5 ని కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా మొదటి కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టాను. తీర్మానం ఆమోదించారు. ఇంతవరకు మన కార్పోరేషన్ ఆఫీసర్స్‌లో స్పందన లేదు. ప్రత్యేక రాజధాని అయిన మన నగరంలో బందరు రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ పెరిగిపోయి ముఖ్యంగా 17వ డివిజనులో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. వచ్చే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఈ వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/413- 17వ డివిజనులో ఉన్నటువంటి కొన్ని రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నది. బందరు రోడ్డు ప్రక్కనే ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయి ఉన్నాయి. రాబోయే పుష్కరాల సందర్భముగా అయినా డివిజనులో రోడ్ల నిర్మాణం చేపట్టవలసినదిగా స్థానిక కార్పోరేటర్‌గా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

84/414- 4వ డివిజను పరిధిలోని కొండ ప్రాంతాలలో నివసించు ప్రజలకు మెట్లు, రోడ్లు లేక ఉన్న మెట్లు పాడైపోయి అధ్వాన్న స్థితిగా తయారైనది. మెట్లు ఎక్కడానికి వీలు లేక వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. ఎలుకలు త్రవ్వి డ్రైనేజి వాటర్ ఇంటి లోపలికి వస్తున్నది. కావున కొండ ప్రాంతాలైన (అంబేద్కర్ వీధి, బెత్లెహెంనగర్, కార్మికనగర్, యారం వారి వీధి, వాణి స్కూల్ రోడ్డు) ప్రాంతాలలో మెట్లు, రోడ్లు రిపేరు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా మెట్లు వేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

85/415- స్థానిక బీసెంట్ రోడ్డు నందు గల వివిధ షాపుల డోరు నెం.28-2-1 నుండి 28-2-17, 28-3-90 నుండి డోరు నెం.28-1-10, డోరు నెం.28-3-90 నుండి డోరు నెం.28-3-93 వరకు యు/ఎస్ (u/s) 456 మునిసిపల్ కార్పోరేషన్ యాక్ట్ ప్రకారం ఫైనల్ నోటీసులు జారీ చేస్తూ బిల్డింగ్స్ పడిపోవుటకు సిద్ధముగా ఉన్నవని పేర్కొనటం జరిగినది. సదరు బిల్డింగ్స్‌ను కూల్చి వేయవలసినదిగా తెల్పియున్నారు.

సదరు షాపుల యందు షుమారు (300) మూడు వందల మంది ప్రత్యక్షంగా మరియు పరోక్షముగా ఆధారపడి జీవించుచున్నారు. షాపులను తొలగించుట ద్వారా కార్పోరేషన్‌కు అదనముగా సమకూరు ఆదాయము గానీ, ఉపయోగము గానీ ఏమియూ లేదు.

సదరు పైన పేర్కొన్న షాపుల యొక్క బిల్డింగ్ structure strength విషయములో VMC వారు సూచించిన విధంగా NDT టెస్టు చేయకుండా JNTU, కాకినాడ వారు మరియు సిద్ధార్థ ఇంజనీరింగు కాలేజీ వారు వారి రిపోర్టు ఇచ్చినారు. అందు బిల్డింగ్స్ నివాస యోగ్యము కాదని పేర్కొనినారు. కానీ ఎన్.ఐ.ఐ.టి (NIIT) వరంగల్ వారు కార్పోరేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు సూచించిన విధంగా NDT టెస్టు చేసి బిల్డింగ్స్ నివాసమునకు యోగ్యమని పేర్కొనినారు.

కావున పైన పేర్కొన్న డోరు నెంబర్లు గల షాపులకు కార్పోరేషన్ వారు ది.20-10-2014 న ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారు జారీ చేసిన ఉత్తర్వులు నిలుపుదల

చేసి NDT టెస్టులను సిద్ధార్ధ ఇంజనీరింగ్ మరియు కాకినాడ JNTU వారి యొక్క రిపోర్టులను తీసుకున్న తర్వాత తగుచర్యలు తీసుకోవలసినదిగా అప్పటివరకు షాపుల కూల్చివేతను నిలిపివేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

86/416- The Young Men's Muslim Association Reg.No.8, 11-1-93 అయినది. గత పూర్వము నుండి కూడా అనేకమైనటువంటి సంఘ శ్రేయస్కరమైన కార్యక్రమములు: లైబ్రరీ, ఉచిత మహిళా కుట్టుమిషన్ నేర్పు కేంద్రం, బీద మహిళా వయో వృద్ధులకు షుమారు 90 మందికి రూ.250/- చొప్పున మరియు బీదవారికి ఉచిత వైద్యము మరియు మందులు ఇప్పించుట, ప్రతి సవత్సరం బీద విద్యార్ధినీ విద్యార్థులకు చదువు నిమిత్తం స్కాలర్షిప్‌లు, అనాధలుగా చనిపోయినవారికి వారి దహన సంస్కారములకు అయ్యే ఖర్చు భరించుట, బీద మహిళల వివాహమునకు పారితోషికము ఇచ్చుట అంతేకాకుండా వేసవికాలంలో చలివేంద్రములు ఏర్పాటు చేయుట, కళ్యాణమండపమును తక్కువ అద్దెకు ఇచ్చుట, అంతేకాకుండా జాతీయ దినములైన "ఆగష్టు-15" న మరియు "జనవరి-26" న ఉత్సవ కారక్రమములు జరుపుట.

ఈ పైన పేర్కొనబడిన కార్యక్రమములతో కుల, మత రహితముగా విజయవాడ వాసులకు సేవలు అందించుచున్నాము.

ఈ పై కార్యక్రమములు చేయుటకు ఇప్పుడు ఉన్నటువంటి స్థలం సరిపోకపోవుటవలన ఇంకా పలు సేవా కార్యక్రమములు విస్తారముగా చేయలేకపోవుచున్నాము. గాన పెద్దలు మా Association (The Y.M.M.A) కు అద్దె ప్రాతిపదికపై మా అసోసియేషన్ సరిహద్దు గోడగా యున్న రెహమాన్ పార్కు స్థలమును (నిర్వీర్యముగా వున్న స్థలం) 200 గజములు లీజు అద్దె కూడిన విధముగా మాకు ఇప్పించవలసినదిగా కోరుచున్నాము. అంతేకాకుండా గతంలో అనగా 21-10-2002 రోడ్డు వైడనింగ్ నిమిత్తం Free of Cost గా 74.61 Sq.Yds (or) 671.49 Sft స్థలమును ఇచ్చినాము మరియు భవిష్యత్తులో Road widening కి కూడా సహకరించగలమని తెలియచేస్తున్నారు.

**<u>శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

87/417- 59వ డివిజన్‌లో కట్ట ప్రక్క రోడ్డు పూర్తిగా పాడయిపోయినది. SC లు ఎక్కువగా ఉన్న రోడ్డు కావున SC ST నిధుల నుండి ఆ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

88/418- మా పరిధిలో 55, 56, 57, 58, 59 డివిజన్ హద్దులు నిర్ణయించి వ్రాత పూర్వకంగా తెలియచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

89/419- మన విజయవాడ రాజధానిగా రూపుదిద్దుకున్న తరుణంలో మన కార్పోరేషన్‌కు గెస్ట్ హౌస్ అవసరం పెరిగినది. కావున ఉన్న గెస్ట్ హౌస్‌కు మరమ్మత్తులు నిర్వహించి 1963 లో నిర్మించి శిధిలావస్థకు చేరిన పాత గెస్ట్ హౌస్ స్థానంలో కొత్తది నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

90/420- 59వ డివిజన్ పరిధిలోని కుందావారి కండ్రిక విలేజి పోర్షన్ నందు అనేక గృహములకు వంశపారంపర్యంగా సంక్రమించు కారణంగా వారికి సంబంధించి సరైన ఆధారాలు లేని కారణంగా వారికి ఇంటి పన్ను వేయుటలేదు. నేను కార్పోరేటర్‌గా గెలిచిన నాటి నుండి కమీషనర్ గారికి, రెవిన్యూ అధికారులకు విన్నవించుచున్నాను. అదాలత్ గ్రామము నందు నిర్వహించి, నోటరీ అఫిడవిట్ ద్వారా **గృహాలకు పన్ను మరియు డోరు నెంబరు** కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

91/421- 59వ డివిజన్ నందు తరచూ నీటి ఎద్దడి వచ్చుచున్నది. కావున No.4 బోర్లు 25 కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

92/422- 59వ డివిజన్ లోని D.P. స్టేషన్ ప్రక్కనున్న ఖాళీ ప్రదేశంలో ఒక దోబీఖానాను నిర్మించవలసినదిగా కోరుచున్నాను. దీనివలన 55, 56, 57, 58 డివిజన్స్ వారు కూడా వాడుకొను అవకాశము కలదు. కావున దోబీఖానాను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

93/423- 44వ డివిజన్ BRTS రోడ్డు మీద షుమారు 100 మంది పైగా ప్రమాదానికి గురియై మరణించే వారి సంఖ్య అత్యధికంగా ఉన్నది. కాళ్ళు, చేతులు విరిగి అంగ వైకల్యంతో ఉన్నారు. భానునగర్, గులాబీతోట, ప్రజలు రోడ్డు "మధ్యలో" రోడ్డు దాటకుండా విశాఖపట్నంలో BRTS రోడ్డు పై వేసిన విధంగా సెంట్రల్ లైను ఐరన్ గ్రిల్స్ బిగించి, ఈ ప్రమాదమును అరికట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

94/424- విజయవాడ నగరంలో వీధి వ్యాపారాలు నిర్వహించి కుటుంబ పోషణ చేయు నిరుపేద, మధ్య తరగతి వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన "ప్రధానమంత్రి ముద్రా యోజనా పథకం" ద్వారా ఋణ సదుపాయం కల్పించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

95/425- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2016 ఆగష్టు మాసంలో కృష్ణా పుష్కరాలు నిర్వహించవలసి యున్నది. ప్రతి 12 సం.ల కొకసారి కృష్ణా పుష్కరాలు విజయవాడ నగర ఉత్సవాలుగా నిర్వహించాల్సి ఉంటుంది. నగరంలో ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయవలసియున్నది.

ప్రస్తుతం విజయవాడ నగరంలోని అనేక ప్రధానమైన రోడ్లు కె.టి.రోడ్డు, నెహ్రూ రోడ్డు, పిన్నమనేని రోడ్డు మొదలైన అనేక రోడ్లు పాడై యున్నవి. అందువలన నగరంలో ప్రధానమైన రోడ్లతోపాటు వివిధ డివిజన్లలో ఉన్న ముఖ్యమైన రోడ్లు కూడా తగిన రిపేర్లు చేయుటకు సర్వే నిర్వహించి, ఆయా రోడ్ల రిపేర్లు త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

96/426- విజయవాడ నగరంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమము నందు నగరంలోని అల్పాదాయ వర్గాల వారికి రేషన్ కార్డులు, పింఛను పథకాలు మంజూరు చేస్తూ కార్డులు యివ్వడమైనది. ఈ రేషన్, పింఛను కార్డులందు లబ్దిదారులకు సంబంధించిన పేర్లు, అడ్రసు వివరాలు చాలా తప్పులు ముద్రించబడి యివ్వడం వలన లబ్దిదారులకి న్యాయంగా లభించవలసిన ప్రతిఫలాలు అందక తీవ్ర యిబ్బందులకు గురి అవుచున్నారు. కొన్ని కార్డులకి రేషన్ సరుకులు యివ్వడానికి డీలర్లు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమం పూర్తి పారదర్శకంగాను, లోపరహితంగాను ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించినపుడు మాత్రమే లబ్దిదారులకు న్యాయం జరుగుతుంది. కావున జన్మభూమి కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు యిచ్చిన రేషన్, పింఛను కార్డులందు తప్పులు సవరించుటకు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

97/427- విజయవాడ నగరంలో పాఠశాలలు, ప్రార్థనాలయాలకు 100 మీటర్ల దూరం వరకు ప్రధానమైన రహదారులు ఉన్న ప్రాంతంలో బార్ షాపుల ఏర్పాటుకు నిరాకరించాలనీ, బార్ ఏర్పాటు చేయు స్థలంలో 200 మీటర్ల విస్తీర్ణం, పార్కింగ్ సౌకర్యం కలిగియుండాలనీ, తదితర నిబంధనలు పాటించకుండానే బార్ షాపుల ఏర్పాటుకై నగరపాలక సంస్థ వద్ద నుండి నిరభ్యంతర ధృవ పత్రం పొందుటకు వచ్చుచున్న అర్జీలు తిరస్కరించాలని ఆయా నివాస ప్రాంతాల ప్రజల స్థితిగతులు పరిశీలించి బార్ షాపుల ఏర్పాటును వ్యతిరేకించాలని నిబంధనలు తప్పక అమలు జరుగునట్లు, అతిక్రమించినవార్పై వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి పిరియా జగదాంబ, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

98/428- 55వ డివిజన్ నందు పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా స్థానికులు చాలా కాలముగా కోరుచున్నారు.

కనుక ప్రజల కోరిక ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు గారి సేవలకు గుర్తింపుగా పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

99/429- విజయవాడ కృష్ణలంక బస్టాండు నుండి రామలింగేశ్వరనగర్ స్క్రూ బ్రిడ్జి వరకు ఉన్న (NH-5) నేషనల్ హైవే రోడ్డు 4 లైన్ల రోడ్డుగా ఏర్పాటు చేయుచున్నందున కృష్ణలంక ప్రజల రాకపోకలు విజయవాడ నగరంతో నిలిచిపోవు పరిస్థితి ఏర్పడుచున్నది. ఇప్పటి రోడ్డు 2 వేగా ఉన్నప్పటికీ నిత్యం అనేక ప్రమాదాలు జరుగుచున్నవి. 4 వే రోడ్డుగా ఏర్పడిన తరువాత పరిస్థితి భయాందోళనలకు గురి కావలసి వస్తున్నది.

కావున నేషనల్ హై వే రోడ్డు, రాణీగారితోట రామాలయం వద్ద "సబ్-వే" నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

100/430- మన విజయవాడ రాజధాని నగరంలో అతి పెద్ద కమర్షియల్ ఏరియా అయిన NTR Complex మరియు AMC Complex లు అతి పెద్ద లావాదేవీల వాణిజ్య కూడలి. మాకు సెక్యూరిటీ కరువయింది. ఎన్నిసార్లు అధికారులతో మొరపెట్టుకున్నా ఫలితం సాధ్యం కాలేదు. మా యొక్క స్థానిక కార్పోరేటర్ గారికీ మరియు MLA గారి దృష్టికీ తేవడం జరిగింది. వారి ద్వారా మీ యొక్క దృష్టికి తేవడం జరిగింది. కావున దయ ఉంచి కనీసం ఒక్కొక్క కాంప్లెక్సుకి ఇద్దరు చొప్పున రెండింటికీ నలుగురు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నారు.

101/431- NTR Complex మరియు AMC Complex కాంపౌండులలో కొట్టమ్మ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా కాపురముంటూ అన్ని కార్యకలాపాలను యధేచ్ఛగా కొనసాగించుచున్నది. మా షాపుల వారికి విధులు నిర్వహించుటకు విఘాతం కలిగిస్తున్నది. పొయ్యి పెట్టి వంట చేయటం, కాంప్లెక్సులో బట్టలు ఉతకడం, స్నానాలు చేయడం, చేపలు కాల్చడం, మద్యం త్రాగి పెద్దగా అరవడం, గొడవలు చేయడం, షాపు ముందు ఉన్న లైట్లు పగలగొట్టటం, కాంప్లెక్సు లోయర్ గ్రౌండులో వేళాపాళా లేకుండా పొయ్యి పెట్టి వంట చేయటం ద్వారా వ్యాపించే పొగవలన షాపుల్లో ఉండే వారికి యిబ్బంది కలిగించడం, గంజాయి, గుట్కా మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ రోజూ అందరూ త్రాగి షాపుల ముందు కర్రలతో కొట్టుకోవడం వలన కాంప్లెక్సులోని వ్యాపారుస్తులకు, వినియోగదారులకు, ప్రజలకు

చాలా యిబ్బంది కలుగుతుంది. కావున ఈమెను వెంటనే కాంప్లెక్సు నుండి ఖాళీ చేయించవలసినదిగా కోరుచున్నారు.

102/432- 21వ డివిజన్ నందు గల మెరక చేయవలసిన కల్వర్టులు షుమారుగా 21 ఉన్నవి. వాటిని వెనువెంటనే మరమ్మత్తు చేయవలసినదిగా కోరుచూ నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లకు ట్రాఫిక్ సమస్యను కొంతవరకైనా తగ్గించవలసినదిగా కోరుచూ వాటి వివరములు ఈ దిగువ పొందుపరచుచున్నాను.

(1) చల్లపల్లి బంగ్లా దగ్గర శివాలయం వీధి నుండి గోపాలరెడ్డి రోడ్డు కార్నర్‌లో గల కల్వర్టు.
(2) గోపాలరెడ్డి రోడ్డు నుండి తాడంకి వారి వీధి మలుపులో గల కల్వర్టు.
(3) గోపాలరెడ్డి రోడ్డు నుండి అట్టారత్తయ్య వీధి మలుపులో గల కల్వర్టు.
(4) గోపాలరెడ్డి రోడ్డు నుండి రాజగోపాలాచారి వీధి మలుపులో గల కల్వర్టు.
(5) గోపాలరెడ్డి రోడ్డు నుండి బీసెంటురోడ్డు మలుపులో గల కల్వర్టు.
(6) జె.డి హాస్పటల్ రోడ్డు నుండి బీసెంటు రోడ్డు మెయిన్ కల్వర్టు.
(7) గోపాలరెడ్డి రోడ్డు నుండి ముద్దా సాంబయ్య వీధిలో ఉన్న కల్వర్టు.
(8) బీసెంటు రోడ్డులో గల రామాలయం ముందు గల కల్వర్టు.
(9) కాంగ్రెస్ ఆఫీసు నుండి కాళేశ్వరరావు రోడ్డులో గల కల్వర్టు.
(10) దుర్గయ్య వీధి నుండి కాళేశ్వరరావు రోడ్డులో గల కల్వర్టు.
(11) కాళేశ్వరరావు రోడ్డు నుండి గుడ్‌మార్నింగ్ టీ స్టాల్ ముందు గల కల్వర్టు.
(12) మ్యూజియం రోడ్డు నుండి నవరంగ్ ధియేటర్ సందులోని కల్వర్టు.
(13) బీసెంటు రోడ్డు నుండి గూడవల్లి వారి వీధి లోని కల్వర్టు.
(14) బీసెంటు రోడ్డు నుండి గూడవల్లి వారి వీధి కార్నర్ లోని (మినర్వా హోటల్ ముందు) కల్వర్టు.
(15) ప్రకాశం రోడ్డు నుండి రామమందిరం రోడ్డు కి తిరిగే మలుపులో గల కల్వర్టు.
(16) మల్లాది వారి వీధి నుండి నక్కల రోడ్డుకు తిరిగే మలుపులో గల కల్వర్టు.
(17) కాళేశ్వరరావు రోడ్డు నుండి ముద్దా సుబ్బయ్య వీధికి తిరిగే మలుపులో గల కల్వర్టు. (జయదుర్గా హోటల్)
(18) కాళేశ్వరరావు రోడ్డు నుండి నక్కల రోడ్డుకి తిరిగే మలుపులో గల కల్వర్టు. (శ్రీధర్ కేసింగ్ సెంటర్)
(19) శేషాద్రి శాస్త్రి వీధి నుండి గోపాలరెడ్డి రోడ్డుకి తిరిగే మలుపులో గల కల్వర్టు. (రమా కట్ పీసెస్ సెంటర్)
(20) మ్యూజియం రోడ్డు నుండి గోపాలరెడ్డి రోడ్డు కార్నర్ కల్వర్టు. (7 days hotel opposite)
(21) ప్రకాశం రోడ్డు నుండి శేషాద్రి శాస్త్రి వీధి మలుపు వద్ద కల్వర్టు. (Andhra Hospital opposite)

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

103/433- 48వ డివిజను పరిధిలో తమిళ స్కూల్ నుండి RCM చర్చి వరకు UGD మరియు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

104/434- నగర పరిధిలోని 59 డివిజన్లలో స్పీడు బ్రేకర్లు కావాలని అంతకుముందు కౌన్సిల్ సమావేశము నందు తీర్మానము చేసినారు. కానీ యింతవరకు అది కార్యరూపం దాల్చలేదు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

105/435- బీసెంటు రోడ్డులో హాకర్లకు సరైన ప్రత్యామ్నాయం చూపించి వారికి జీవనభృతికి అంతరాయం కలుగకుండా చూడాలని ప్రతిపాదించడమైనది.

106/436- 48వ డివిజను పరిధిలో బాలాజీ టీ స్టాల్ మొదలుకొని ఖుద్దూస్ నగర్ ఆరు పంపుల బావి రోడ్డు చివరి వరకు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

107/437- 2వ డివిజను గుణదల ఏరియాలో పవర్ ఆఫీసు వద్ద VMC ప్రైమరీ స్కూలు ఉంది. దీనిలో కేవలం 12 మంది విద్యార్థులు చదువుతున్నారు, టీచర్సు ఇద్దరు ఉన్నారు. ఈ స్కూలు ఆవరణ తక్కువగా ఉండి ఎప్పుడూ చుట్టూ నీరు నిలబడి ఉంటుంది. ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో ఉంది. స్కూలు షెడ్డు పై కప్పు కూడా పగిలిపోయి చాలా అధ్వాన్నంగా ఉంది. కాబట్టి ఈ స్కూలును కామినేనినగర్‌కు షిఫ్ట్ చేయవలసినదిగా కోరుతున్నాను. కామినేనినగర్ చుట్టుప్రక్కల ఎక్కడా స్కూలు లేనందున అక్కడిపిల్లలకు ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి తప్పనిసరిగా అక్కడ ఉన్న కాలనీ ఓపెన్ సైటులోకి మార్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కె.రమాదేవి, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

108/438- 12వ డివిజను కృష్ణవేణీ స్కూలు రోడ్డు నందు గల శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆఫీసు దగ్గర గల సర్కిల్ నందు "శ్రీకృష్ణదేవరాయలు" విగ్రహం ఏర్పాటుకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

109/439- 12వ డివిజను దర్శిపేటలోని కృష్ణవేణి వాటర్ ప్లాంటు ప్రక్క రోడ్డుకి "యామా రంగయ్య" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సఫేరా బాను, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

110/440- 6వ డివిజనులోని మాచవరం, మారుతీనగర్, చుట్టుగుంట ఏరియాలలో గులాం మొహిద్దీన్ కొండ ప్రాంతాలలో కొత్తగా కరంటు స్తంభాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

111/441- 6వ డివిజనులోని SRR సెంటర్, మసీదు వీధి, జమిందారు వీధి కొండ, ప్రతిభానికేతన్ వీధి కొండ ప్రాంతాలలో మెట్ల మార్గం నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

112/442- 6వ డివిజనులోని చుట్టుగుంట, గులాం మొహిద్దీన్ నగర్‌లోని పాత సర్వోదయ స్కూల్ వీధికి "గన్నే రామలింగేశ్వర రావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

113/443- 26వ డివిజనులోని అండమాని బ్రహ్మయ్య వీధి, సిమెంటు రోడ్డు, RK పబ్లిక్ స్కూల్ రోడ్డు, శంకర మఠం రోడ్డు, ఆంజనేయస్వామి గుడి రోడ్డు, చెక్‌పోస్టు రోడ్డు, తూనుగుంట్ల వెంకటరత్నం రోడ్డు, కె.సి.పబ్లిక్ స్కూల్ రోడ్డు లందు మరియు డివిజన్‌లో గల కార్పోరేషన్ ఉన్నత పాఠశాలల వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

114/444- 14వ డివిజనులోని ఈ క్రింద ఉదహరించినటువంటి తారు రోడ్లు పూర్తిగా పాడైపోయి నందున రోడ్లను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది:

(1) రజిత్ భార్గవ్ రోడ్డు
(2) బాలాజీనగర్ రీడింగ్‌రూము నుండి సులభా కాంప్లెక్సు వరకు
(3) గీతానగర్ కట్ట నుండి పోలీస్‌కాలనీ మెయిన్ రోడ్డు
(4) రామలింగేశ్వరనగర్ మెయిన్ రోడ్డు

115/445- 14వ డివిజనులోని యు.జి.డి.లైన్లు పూర్తి అయినందువలన ఈ క్రింద ఉదహరించినటువంటి రోడ్లలో సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది:

(1) గీతానగర్ కరకట్ట మీద ఉన్నటువంటి రోడ్డు చర్చి మొదటి నుంచి భూపేష్ గుప్తానగర్ వెళ్లే కరకట్ట రహదారి మార్గము.
(2) బాలాజీనగర్ మట్టి రోడ్డు
(3) V.B.M. కాలేజీ వెనక నుంచి గంగానమ్మ గుడి వరకు ఉన్న రోడ్డు
(4) గాయత్రి రోడ్డు
(5) కృష్ణవేణి రోడ్డు
(6) శివశంకర్ రోడ్డు
(7) V.M.R. రోడ్డు
(8) నీలవేణి రోడ్డు
(9) సాయిరాం రోడ్డు
(10) చెల్లారావు రోడ్డు నుంచి ఎన్.రఘు రోడ్డు వరకు ఉన్న క్రాస్ రోడ్డు
(11) యర్రబోతు వారి రోడ్డుకు డౌన్‌లో ఉన్న రోడ్డు
(12) చెల్లారావు రోడ్డు నుండి డౌన్‌లో ఉన్న రోడ్డు
(13) SRKM పబ్లిక్ స్కూల్ రోడ్డు
(14) VM రంగా రోడ్డు
(15) అయ్యప్పస్వామి రోడ్డు
(16) ఎన్.రఘు రోడ్డు
(17) కొమ్మా పూర్ణచంద్రరావు రోడ్డు
(18) ఠాగూర్ రోడ్డు
(19) రాయపాటి వెంకట రమణమ్మ వీధి
(20) రాయపాటి సత్తెయ్య వీధి
(21) గాంధీ కాలనీలో ఉన్న లింకు రోడ్లు మొత్తం
(22) భూపేష్ గుప్తానగర్‌లోని ప్రధాన రహదారి కరకట్ట నుంచి కిందకు దిగటానికి మెట్లు.

116/446- 14వ డివిజన్‌లోని ఈ క్రింద ఉదహరించినటువంటి ప్రాంతాలలో వర్షపు నీరు పారుదల కొరకు డ్రైన్లను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది:

(1) బాలాజీనగర్ మట్టి రోడ్డు ప్రక్కన ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్లు
(2) 14, 15 డివిజన్ల మురుగు నీరు పారుదల కొరకు ఏర్పాటు చేసినటువంటి భూపేష్ గుప్తానగర్‌లోని డ్రైను నిర్మాణం
(3) పోలీస్ కాలనీ అవుట్ ఫాల్ డ్రైను
(4) పూర్ణచంద్రనగర్, కళానగర్ వీటిని కలుపుతూ ఉన్నటువంటి డ్రైను
(5) రజిత్‌భార్గవ రోడ్డు నుండి STP రోడ్డు వరకు ఉన్న డ్రైను

117/447- 14వ డివిజనులోని బందరు కాలువ ఒడ్డున ఉన్నటువంటి స్నానాల రేవును రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(1) స్క్రూ బ్రిడ్జి దగ్గర ఉన్న రేవు
(2) నీలవేణి రోడ్డుకు ఎదురుగా ఉన్న రేవు
(3) రామలింగేశ్వరనగర్ కరకట్ట చివర ఉన్న రేవు

118/448- గత 50 సంవత్సరములుగా చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నటువంటి బీసెంటు రోడ్డులోని హాకర్లను బీసెంటు రోడ్డు నుంచి తొలగించరాదని ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

119/449- 28వ డివిజనులోని దర్గా ప్రాంతం పూర్తిగా వెనకబడిపోయింది. ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడయిపోయింది. కావున ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థల కోసం కొత్త డ్రైనేజీ, సైడు కాలువలు నిర్మించి క్రింద ప్రాంతంలో మురుగునీటి పారుదల అయ్యే విధంగా సైడు కాలువలు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

120/450- విజయవాడ నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలోని కట్ట క్రింద ప్రాంతంలోని 5 డివిజన్‌లలో ఎక్కడా "గ్రంధాలయం" లేదు. కావున ఈ ప్రాంతంలో గ్రంధాలయం కోసం 28వ డివిజన్‌లో మన కార్పోరేషన్ పరిధిలో స్థలం కేటాయించవలసినదిగా మన కౌన్సిల్ ద్వారా కోరుతున్నాను. కావున నిర్మాణానికి అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని 28వ డివిజన్‌లో కొందరు ఆర్థికంగా సహకరిస్తారని హామీ ఇచ్చారు. కావున గ్రంధాలయ నిర్మాణానికి "కౌన్సిల్" మరియు కొంత "నిధి" ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

121/451- విజయవాడ నగరపాలక సంస్థ నుండి దాతల సాయంతో నిర్మించిన (ఫన్ టైమ్ క్లబ్) వంటి అన్ని కార్పోరేషన్ ఆస్తులు, లీజులకు ఇచ్చిన బిల్డింగ్స్, పార్కులు, క్లబ్స్, కల్చరల్ బిల్డింగ్, కళ్యాణమండపములు వంటి అన్ని ఆస్తులపై తప్పనిసరిగా దాతల పేరుతోపాటు "విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్" VMC పేరు తప్పనిసరిగా వ్రాసి పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

122/452- విజయవాడ నగరం బీసెంట్ రోడ్డు, కారల్‌మార్క్స రోడ్డు తదితర ప్రాంతాలలో చిన్న చిన్న వ్యాపారులు నిర్వహిస్తున్న వీధి వ్యాపారులను నగరపాలక సంస్థ తొలగించు చర్యలు చేపట్టడం వలన వారి జీవనోపాధి కోల్పోవుచున్నారు. హాకర్ల జీవనోపాధి అయిన వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు కల్పించే చర్యలు చేపట్టరాదని గతంలో సుప్రీమ్ కోర్టు తగు సూచనలు సలహాలు జారీ చేస్తూ ఆదేశాలివ్వడమైనది. విజయవాడ నగరంలో ఎక్కడైనా హాకర్ల తొలగింపు చర్యలకు ప్రయత్నిస్తే వారి జీవనోపాధి అయిన వ్యాపారాలు నిర్వహణకు అనుగుణంగా ఉన్న ప్రదేశానికి తరలించాలని వారి వ్యాపారం ఆ ప్రదేశంలో అభివృద్ధికి అవసరమైన ఋణ సదుపాయాలు కల్పించునట్లు కూడా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్.ఎల్.ఏ. గారి ప్రతిపాదన:-**

123/453- 55వ డివిజను నందు పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా స్థానికులు చాలాకాలంగా కోరుచున్నారు.

కనుక ప్రజల కోరికననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు గారి సేవలకు గుర్తింపుగా పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

124/454- 30 డివిజను లోని కె.ఎల్.రావు పార్కు నందున్న పిల్లల ఆట వస్తువులు అన్నీ శిధిలావస్థకు చేరియున్నాయి. కావున వాటిని బాగుచేయించి పార్కులు సుందరంగా మార్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

125/455- 1 టౌన్ 35వ డివిజన్ 30, 31, 32, 37 డివిజన్‌లలో ఎక్కువమంది దళితులు, మాదిగలు, మాలలు ఎక్కువమంది నివసిస్తున్నారు. చిట్టినగర్ సెంటర్ విస్తరిస్తున్నారు కాబట్టి అక్కడ ఆ చిట్టినగర్ జంక్షన్‌లో మధ్యలో "డా.బాబూ జగజీవన్‌రామ్" విగ్రహం పెట్టవలసినదిగా కోరుచున్నాము. దళితుల యొక్క మనో భావాలు దెబ్బతినకుండా వారు ఎప్పటినుండో కోరుకుంటున్నారు. అక్కడ చిట్టినగర్ జంక్షన్ మధ్యలో, రింగ్ మధ్యలో "మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగజీవన్‌రామ్" గారి విగ్రహం పెట్టుటకు తమరు కౌన్సిల్ తీర్మానం చేసి పర్మిషన్ యిప్పించవలసినదిగా ప్రార్ధించుచున్నాము.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

126/456- సత్యానారాయణపురం తాడంకి వారి వీధి నందు కలిగిన మునిసిపల్ కార్పోరేషన్ ఖాళీ స్థలం నిరుపయోగంగా వున్నది. అందునా రాత్రిళ్లు తాగుబోతులు అక్కడ కుర్చొని త్రాగడం, చైన్ స్నాచింగ్ చేయువారు అటుగా వెళుతున్న మహిళలపై దాడిచేయటం జరుగుచున్నది. అందువలన దానిలో 500 గజముల స్థలమును బ్రహ్మకుమారి సమాజం వారికి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

127/457- సత్యానారాయణపురం నందలి కర్మల భవనము అసాధారణ రీతిలో ఆక్షనులో రూ.6,00,000/- లకు పైగా వేలంపాట వోవడం జరిగింది. ఆ రీతిన చూచినట్లయితే మధ్యతరగతి కుటుంబీకులు అక్కడ కార్యక్రమం చేసుకోవడానికి ఆర్ధికంగా ఎంతో భారం పడవలసి ఉంటుంది. కనీసం సత్యానారాయణపురంలోని కర్మలభవనం కార్పోరేషన్ వారు నిర్వహణ జరిపినట్లయితే బాగుంటుందని మరియు కర్మల భవనం నందు గల మౌళిక సదుపాయములను సరిచేయాలని ప్రతిపాదించడమైనది.

128/458- సత్యానారాయణపురం NRP రోడ్డు నందు ఆక్రమణలు ఎక్కువై వోవడం వలన ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతుంది. దానివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిమీద పోలీసులు చర్యలు తీసుకున్నప్పటికినీ కార్పోరేషన్ వారు టౌన్ ప్లానింగ్ వారి ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

129/459- సత్యనారాయణపురం రోడ్ల నందు వర్షము పడినప్పుడల్లా విపరీతంగా వర్షపు నీరు నిలుస్తున్నది. ఆ సమస్యను నివారించుటకుగాను కేంద్ర ప్రభుత్వం స్ట్రామ్ వాటరు వెళ్లుటకుగాను ఏర్పాటు చేసిన పథకములో నుంచి నిధులను కేటాయించి నీరు నిలవకుండా సైడు కాలువలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

130/460- 34వ డివిజనులోని కె.టి.రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఆంజనేయవాగు రోడ్డు కొంతమేరకు పల్లములో ఉన్నందున సైడు కాలువలలో నుండి మురుగునీరు రోడ్డు మీదకు వచ్చి రోడ్డు నిండి మురుగునీరు, చెత్త కె.టి.రోడ్డు మీదకు కూడా వచ్చుచున్నది. ఇది ప్రతిరోజూ జరుగుచున్నది. కావున సత్వరమే సైడు డ్రైను నిర్మాణం పెంచి మరియు పల్లములో నున్న రోడ్డును ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

131/461- 34వ డివిజన్‌లో నున్న అన్నపూర్ణాదేవి నగరపాలక సంస్థ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో షుమారుగా 700 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం కలిపి విద్యార్థినీ విద్యార్థులకు క్లాసులలో బోధన జరుగుచున్నది. తగినన్ని తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 2011-2012 సం. నుండి ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేయడం జరిగినది. అప్పటినుండి ఇంగ్లీషు మీడియం 10వ తరగితిలో 100% ఉత్తీర్ణులు అగుచున్నారు. స్కూలుకు ఎదురుగా ఉన్న KBN కాలేజీ ప్రక్కన షుమారుగా 350 చ.గ. ల కార్పోరేషన్ వారి స్థలం ఉన్నది. కావున దాతల సహాయంతో ఇక్కడ ఇంగ్లీషు మీడియంలో ఉన్న 6 నుండి 10 వ తరగతి వరకు స్కూలు నిర్మాణం చేపట్టిన యెడల చుట్టుప్రక్కల వారు ఇంగ్లీషు మీడియంలో చదువుకొనుటకు అవకాశం ఉంటుంది. తద్వారా తరగతి గదులు చాలక యిబ్బంది పడుతున్న విద్యార్థులకు తరగతి గదులు సరిపోవునని ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

సెక్రటరీ సెల్ ఆఫీసు,
విజయవాడ నగరపాలక సంస్థ,
తేది: 25-01-2016.

"ఎ ర్రా ట"

ది.29-01-2016 శుక్రవారము జరుగబోవు "సాధారణ సర్వ సభ్య సమావేశపు" ఎజెండా (మెయిన్ ఎజెండా) లోని అంశము నెం.13/343లో మార్పులు చేసినందున, అందుకు బదులుగా ఈ క్రింది పేర్కొన్న అంశమును చదువుకొనవలసినదిగా గౌరవ మేయరు, డిప్యూటీ మేయరు, అందరు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులను, ఎక్స్-అఫిషియో సభ్యులను కోరడమైనది మరియు సదరు సవరణను గమనించవలసినదిగా అందరు గౌరవ సభ్యులను కోరడమైనది.

**అంశము :**

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు విజయవాడ నగరపాలక సంస్థ మరియు CRDA నందు జరుగు వివిధ మీటింగుల నందు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నుల నిర్వహణ వ్యవస్థ కొరకు అత్యంత ఆధునికమైన డ్రోన్ ఏరియల్ సర్వే, స్మార్ట్ మెజర్‌మెంట్ మరియు జియో టాగింగ్ పద్ధతులను బి.ఓ.టి. పద్ధతిపై నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను విధించబడని ఆస్థులకు మరియు ఆస్థి పన్ను తక్కువగా విధించబడిన ఆస్తులకు సరియగు రీతిలో ఆస్థి పన్ను విధించుటకు పై పద్ధతి అమలుజరుపుట గురించి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో "Property Tax Management System for Municipal Corporation" ప్రాజెక్టు కు అగు ఖర్చు అంచనా వివరములు మరియు విధి విధానములు ప్రైవేట్ ఏజెన్సీ వారు ఈ క్రింది విధముగా ఆఫీసు వారికి సమర్పించియున్నారు.

| Task | Unit cost in USD | Volume of work | Estimated value in USD $ | Estimated value in INR @68 Rs |
|---|---|---|---|---|
| Aerial Suvey 5 CM GSD-UAS for 80 Sq.Km | 350 | 80 Sq.Km | 28,000 | 19,04,000 |
| Ground Control Points (GCP) setup | 50 | 210 | 10,500 | 7,14,000 |
| Smart Measure and Geo-Tag | 2.2 | 60,000 | 1,32,000 | 89,76,000 |
| Geo-Data base modeling and set-up | 22,150 | NA | 22,150 | 15,06,200 |
| Property Tax Management System | 5,17,000 | NA | 5,17,000 | 3,51,56,000 |
| Maintenance PA PTMS | 7,400 | 7,400 | 7,400 | 5,03,200 |
| IT insfrastructure | -- | -- | 1,07,700 | 73,23,600 |
| **Total :** | | | **8,24,750** | **5,60,83,000** |

- Tax: Local taxes if any extra

సదరు ప్రైవేట్ ఏజెన్సీ వారు సమర్పించిన విధి విధానములతో మరియు Project Cost తో కూడిన అంగీకార పత్రమును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.A3-122978/2015)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

oOo

**శ్రీ కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

132/462- 43వ డివిజన్ బావాజీపేట సాంబమూర్తి రోడ్డులో "కార్ WASH" నుండి కొత్త వంతెన వరకు గల కార్పోరేషన్ స్థలము నందు లారీలు, ఆటోలు నిలిపి ఆక్రమణలు జరుగుచున్నవి. ఈ సాంబమూర్తి రోడ్డులో త్వరలో "D MART" ప్రారంభమగుచున్నది. కావున ఈ స్థలము నందు లెనిన్ సెంటర్ నందు గల షాపులు లాగా Shopping Complex కట్టిన లేక parking కి అయినా కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఇచ్చినచో ఆదాయం పెరుగును. కావున ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

133/463- టౌన్ ప్లానింగు నందు బిల్డింగు ప్లానులు ఆన్‌లైను విధానము వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. ఈ ఆన్‌లైను విధానము సక్రమముగా పూర్తి స్థాయిలో పని చేయకపోవుట వలన నగరపాలక సంస్థకు ఆదాయానికి తీవ్ర నష్టము జరుగుచున్నది. కనుక ఆన్‌లైను విధానము పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చే వరకు మరియు ప్రజలకు పూర్తి అవగాహన వచ్చేవరకు మాన్యువల్‌గా కూడా బిల్డింగు ప్లానులను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

134/464- విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ గారి ప్రోద్భలముతో నగర మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు మరియు అధికారులతో కలిసి ఢిల్లీ వెళ్లి మినిష్టర్లను కలిసి స్టార్మ్ వాటర్ డ్రైనులకు సెంట్రల్ గవర్నమెంటు నుండి రూ.462 కోట్లు మంజూరు చేయించినారు. రాష్ట్రప్రభుత్వమునకు వచ్చి ఉన్నవి. కేంద్ర ప్రభుత్వం వారు యిచ్చిన G.O. ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పనులు చేసే విధంగాను మరియు విజయవాడ నగరపాలక సంస్థలోని అధికారులకు నగరం మీద అవగాహన ఉండటం వలన నగరపాలక సంస్థ అధికారులతోనే ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్లు అన్నీ కట్టించే విధంగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

135/465- 2వ డివిజను భారతీనగర్ మెయిన్‌రోడ్డుకు "కవిరాజు త్రిపురనేని రామస్వామి" గారి పేరు పెట్టుకొనుటకు కాలనీ వారందరూ అడుగుచున్నారు. కావున ప్రతిపాదించడమైనది.

136/466- శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ నివాసి అయిన శ్రీ పరిటాల ఓంకార్ గారు ఆంధ్ర యూనివర్శిటీ నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినారు. వీరు ప్రముఖ రచయిత, నటులు, సోషల్ వర్కర్, సినిమా రంగంలో ప్రవేశించి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో కథ, మాటలు అనేక సినిమాలకు సమకూర్చినారు.

ఆంధ్రజ్యోతి వార్తాపత్రికకు కొంతకాలం పనిచేసినారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో పనిచేశారు. ఎన్నో నాటకాలు, వ్యాసాలు, శీర్షికలు, 32 సినిమాలకు కథలు, మాటలు వ్రాశారు. అతని ఉత్తమ నటనకు **"భరతముని"** మరియు **"కళావాహిని"** అనే బిరుదములు కూడా పొందినారు. ఇంత బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పరిటాల ఓంకార్ గారు ది.7-1-2007న గుండెపోటుతో మరణించినారు.

వీరి ఘనత భావితరాల వారికి స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వీరి విగ్రహం పెట్టుటకు స్థలం కేటాయించవలసినదిగాను, విగ్రహం సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనుటకు తగు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

137/467- 24వ డివిజన్ నందు గల స్వర్గపురిని స్థాపించి చాలా సంవత్సరములు అయినది. దీనికి రిపేర్లు చాలా ఉన్నవి. చుట్టు ప్రక్కల గ్రీనరీ పూర్తిగా అస్తవ్యస్తముగా ఉన్నది. వాటిలో క్రిమేషన్‌కి సంబంధించిన పరికరములు బాగా దెబ్బ తిన్నవి. కావున స్వర్గపురిని పూర్తిగా పునరుద్ధరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బుగత ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

138/468- 56వ డివిజన్‌లో "E" Block నుండి "G" Block వరకు ఇంటి ప్రక్కన ఉన్న చిన్న చిన్న ఖాళీ స్థలాలను ఎవరి ఇంటి ప్రక్కన స్థలం వారికి ప్రభుత్వ రేటు ప్రకారం ఇప్పించవలసినదిగా కోరుచున్నాము.

గత కౌన్సిల్‌లో కూడా ఈ ప్రతిపాదనను పెట్టాము. కానీ ఇప్పటి వరకు దానిని అమలు చేయలేదు. ఈ కౌన్సిల్‌లో నైనా దీనిని ఆమోదించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

139/469- విజయవాడ నగరపాలక సంస్థ వీధి లైట్ల విభాగము నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో షుమారు 60 మంది వర్కర్లు వివిధ డివిజన్లలో పని చేయడం జరిగింది. నగరపాలక సంస్థ వీధి లైట్ల నిర్వహణను రియల్ ఎనర్జీ సంస్థకు ఒప్పందం ప్రకారం అప్పగించిన దరిమిలా ఇక్కడ పనిచేస్తున్న వర్కర్లను కూడా రియల్ ఎనర్జీ సంస్థ స్వీకరించి వీధి లైట్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించి వారి వేతనాల చెల్లింపు చర్యలు చేపట్టినది. రియల్ ఎనర్జీ సంస్థతో నగరపాలక సంస్థ చేసుకున్న ఒప్పంద కాల పరిమితి ముగింపు దశలో ఉండగా ది.1-5-2015 నుండి 15-8-2015 వరకు అనగా షుమారు 110 రోజులకు సంబంధించిన రూ.20 లక్షల రూపాయల వేతనాలు అక్కడ పనిచేస్తున్న కార్మికులకు చెల్లించబడలేదు. దీనివలన కార్మికులు తీవ్ర అన్యాయమునకు గురి అవుచున్నారు.

విజయవాడ నగరప్రజలకి సేవలందించిన కార్మికులకి వేతనాల చెల్లింపులో జరిగిన అన్యాయమును మానవతా దృక్పథంతో సానుకూలంగా పరిశీలించి కార్మికులకు న్యాయంగా చెల్లించవలసిన వేతనాలు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా చెల్లించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

140/470- 30వ డివిజన్ నందు SHG మహిళలు, SLF's మీటింగ్ కార్యక్రమాలు నిర్వహించుటకు మాకు ఎటువంటి రూమ్ కానీ, హాల్ కానీ లేదని నాకు చెప్పడం జరిగింది. అలాగే CLC సెంటర్ పెట్టుకోవడానికి కూడా Place కావలసి యున్నది. కావున 30వ డివిజను తరపున SHG, SLF మహిళల తరపున కె.ఎల్.రావు నగర్, RCH సెంటర్ ప్రక్కన ఉన్న పార్కు ఖాళీ స్థలంలో మాకు చిన్న హాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వవలసినదిగా 30 వ డివిజను SHG SLF ల తరపున ప్రతిపాదించడమైనది.

**శ్రీ కావటి దామోదరరావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

141/471- 14, 15, 16 రోడ్లను అనుసంధానం చేస్తూ వున్న High way రహదారిని Barcades తో మూసివేయడం జరిగింది. దానివల్ల కొంత యిబ్బంది కలుగుతున్నది. కనుక మధ్యలో ఒక "U" turn ని create చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

142/472- 15వ డివిజన్‌లో 3 బార్లు, 1 వైన్ షాపు వున్నవి. మొన్న సంఘటన దృష్ట్యా ప్రజల శ్రేయస్సు దృష్టిలో వుంచుకొని వాటిని తీసివేసి ప్రజలకు మేలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

143/473- 30వ డివిజన్‌లో గల సాయిరామ్ థియేటర్ సెంటర్, కలరా హాస్పటల్ సెంటర్ నందు కార్పోరేటర్ గారి సొంత ఖర్చులతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

144/474- కె.ఎల్.రావు పార్కు రోడ్డులో నిరుపయోగంగా షుమారు 5000-0 చ.గ. లలో ఉన్న దోబీఖానా నుండి ప్రజలకు అవసరమగు షాదిఖానా మరియు కళ్యాణ మంటపం నిర్మాణం కొరకు 600-0 చ.గ. ల స్థలం కేటాయింపు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

145/475- సిండికేట్ బ్యాంక్ కాలనీ నందు గల కోస్ట్ స్కూల్ ఎదురు రోడ్డులో రోడ్లకి ఇరు వైపుల సైడు డ్రైన్ల నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

146/476- రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు ప్రతిపాదన:

A) డోరు నెం.4-36-25C, 4-36-25B, SAS కాలేజి వెనుక భాగం విశ్వబ్రాహ్మణ వీధి, భీమనవారిపేట.

B) డోరు నెం.4-11-18/1, పెద్ద మస్తాన్ వీధి, రిటైనింగ్ వాల్ పూర్తిగా పాడైపోయినందున పూర్తి మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదన.

147/477- సైడ్ డ్రైన్ నిర్మాణం కొరకు ప్రతిపాదన:

A) అంబటి సముద్రాలు వారి వీధి
B) వీరమ్మ వీధి
C) సెవంత్ డే స్కూల్ రోడ్డు
D) యేసురత్నం వీధి
E) డాక్టర్ షరీఫ్ వీధి
F) సత్తార్ వీధి
G) మసీదు వీధి
H) పెద మస్తాన్ వీధి
I) బండి బాబూరావు వీధి
J) గురుస్వామి వీధిలో (అడ్డరోడ్డు పై భాగం కొండ వైపు)
K) జోసఫ్ వీధి
L) కరుణామయ దేవాలయం పై భాగం
M) వాటర్ ట్యాంక్ రోడ్డు

**శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

148/478- 50వ డివిజను కేదారేశ్వరపేట నందు గల శ్రీ వెలగపూడి లక్ష్మణదత్తు స్కూలు నందు డివిజనులో పూర్వం ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారు ఏ పనులు చేపట్టినా అక్కడ మిగులు మట్టిని రాయి రప్పలను తీసుకువచ్చి స్కూలు ఆవరణ యందు పిల్లలు ఆటలాడుకొనుచూ తిరుగు స్థలంలో ఇష్టానుసారంగా అన్‌లోడ్ చేయటం వలన అక్కడి నేల మొత్తం వర్షాకాల సమయంలో తడిసి క్రుంగిపోయి ఆ మట్టిలోని కంకర రాళ్లు బయటపడి పిల్లలు తిరుగు సమయంలో తరచూ దెబ్బలు తగిలి క్రింద పడిపోయిన సందర్భాలు అనేకం.

కావున అక్కడ రాళ్లతో కూడిన మట్టిని పూర్తిగా తొలగించి దాని స్థానంలో మెత్తటి మట్టిని వేయించటం ద్వారా బడి పిల్లలకు తరుచూ జరుగుతున్న ప్రమాదాలను పూర్తి స్థాయిలో నివారించమని కోరుతూ ప్రతిపాదించడమైనది.

149/479- 50వ డివిజను నందు గల సైడు కాలవ గట్లు ప్రక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్ల యొక్క వేర్లు కాలవ లోనికి చొచ్చుకొని రావటం వలన గట్లు పూర్తిగా ధ్వంసం అయిపోయి మురుగునీరు ప్రవాహానికి పూర్తిగా అడ్డంకిగా మారి అక్కడ అపరి శుభ్ర వాతావరణం ఏర్పడుతున్నది. కావున ఆ పెద్ద చెట్లను వేర్లతో సహా పార్కు సెక్షన్ సిబ్బంది వారితో పూర్తిగా తొలగించమని కోరుతూ వాటి స్థానంలో క్రొత్త మొక్కలను ట్రీ గార్డులను నగరపాలక సంస్థ నిధులతో గానీ లేదా నా సొంత నిధులతో గానీ నాటుటకు సహకారం అందించగలరని కోరుతూ ఆ పెద్ద చెట్లను పూర్తిగా తొలగించమని ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-**

150/480- విజయవాడ నగరంలో గాంధీనగర్‌లో ముఖ్యమైన కూడలిలో జిల్లా జైలు వున్నది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అయిన సందర్భముగా స్థలము చాలా అవసరం. కనుక ఆ జిల్లా జైలును వేరే చోటకు తరలించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

151/481- విజయవాడ నగరంలో చాలా డివిజన్లలో దోమలు ఎక్కువగా వున్నాయని చాలా మంది ప్రజలు బాధపడుచున్నారు. దోమల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని బడ్జెట్ కూడా ఎక్కువ కేటాయించాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

152/482- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేటలో కమ్యూనిటీ హాలు క్రింద నూర్ అహ్మద్ ప్రాథమిక నగరపాలక సంస్థ పాఠశాల ఉన్నది. ఈ పాఠశాలకి ప్రహరీగోడ లేదు. బయట పిల్లలు వచ్చి చాలా గొడవ చేస్తున్నారు. స్కూలు పిల్లలకు చదువుకునేందుకు చాలా యిబ్బందిగా వున్నది. బాత్‌రూమ్ దగ్గర మరియు స్కూలు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ప్రహరీగోడ మరియు గేటు లు కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

153/483- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేటలో మరియు కంసాలీపేటలో సైడు డ్రైన్లు గతంలో ఎత్తుపల్లాలుగా కట్టినందు వలన నీరు అంతా ఎక్కడిదక్కడ నిలిచిపోవుచున్నది. ఎక్కడి చెత్త అక్కడే ఉంటున్నది. డివిజన్‌లో సిల్టు అంతా పేరుకుపోయింది. మహంకాళమ్మ గుడి రోడ్డు దగ్గర సైడు డ్రైన్లు యిరువైపులా పగిలిపోవుట వలన కాలువల్లోని నీరు అంతా ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నది. కావున వెంటనే సైడు డ్రైన్లు నిర్మాణం చేసి మరియు డ్రైన్సులో ఉన్న సిల్టు నంతా తీయించవలసినదిగా మరియు డ్రైన్సులో ఉన్న ఎత్తు పల్లాలు సరిచేసి నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. మరియు ఆ విధంగా చేయుట వలన దోమలు బెడద కూడా తగ్గుతుంది. కావున పైన తెలిపిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

154/484- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేటలో మరియు కంసాలీపేటలో కమ్యూనిస్టు రూమ్ దగ్గర, సాయిబాబా గుడి టర్నింగ్ రోడ్డులో, మహంకాళమ్మ గుడి 2వ సందులో, అంగన్‌వాడీ కేంద్రం దగ్గర మరియు JP అపార్టుమెంట్సుకు వెళ్లే దారిలో స్పీడు బ్రేకర్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

155/485- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేట మరియు 51వ డివిజన్‌లలోని ప్రజలు ఎక్కువమంది కొత్త రాజరాజేశ్వరీ పేటలో గల ర్యాంపు మీదుగా వెళుతుంటారు. కావున పాత రాజరాజేశ్వరీ పేటలో గల ప్రజల మరియు దాతల కోరిక మేరకు మణికంఠ మెడికల్ షాపు వద్ద గానీ, బస్టాపు దగ్గర గానీ "నందమూరి తారక రామారావు" గారి విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

156/486- 49వ డివిజన్‌లో పాత రాజరాజేశ్వరీపేట మరియు కంసాలిపేటలలో వాటర్ ట్యాంకు లేకపోవుట వలన కంసాలిపేటకు నైజాం గేటు బూస్టర్ నుండి ఓల్డ్ రాజరాజేశ్వరీపేటకు మాత్రం నీళ్ళు వస్తున్నాయి. కొత్త రాజరాజేశ్వరీపేట లేదా సింగ్‌నగర్ నుండి నీళ్ళు రావాలి. కానీ నీళ్ళు రెండు పూటలా సరిగా రావడం లేదు. పేద ప్రజలు నివసించే ప్రాంతం కనుక వాటర్ ట్యాంకు కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

157/487- విజయవాడ నగరములో పశ్చిమ నియోజక వర్గములోని ప్రాంతంలో మూడు డివిజన్‌లలో ఎక్కడా గ్రంధాలయం లేదు. కావున, ఈ ప్రాంతంలో గ్రంధాలయం కోసం 49వ డివిజన్‌లో స్థలం కేటాయించవలసినదిగా కోరుచున్నాను. నిర్మాణానికి అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని 49వ డివిజన్‌లో కొందరు ఆర్థికంగా సహకరిస్తారని హామీ యిచ్చారు. ఉర్దూ స్కూలు ప్రక్కన, కమ్యూనిటీ హాలు ప్రక్కన ఖాళీ స్థలము వున్నది. కావున, ఈ గ్రంధాలయ నిర్మాణానికి కొంత కార్పోరేషన్ నిధులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

158/488- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట మరియు కంసాలిపేటలలో తమ్మిన పోతురాజు నగరపాలక సంస్థ పాఠశాలలో అక్కడక్కడ పెచ్చులు ఊడిపోవుచున్నాయి. చిన్నపాటి వర్షం వస్తే స్కూలులోకి నీరు అంతా చేరిపోతున్నది. చిన్న పిల్లలకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు మాత్రమే వున్నది. పైన రేకుల షెడ్డు కూడా శిధిలావస్థలో వున్నది. కావున, దాని స్థానములో డబల్ శ్లాబువేసి పిల్లలకి ఏడవ తరగతి వరకు, ఆడ పిల్లలు మరియు తల్లిదండ్రుల కోరిక మేరకు స్కూలు ఎక్స్‌టెన్షన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

159/489- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో నీటి సమస్య విపరీతముగా వున్నది. జ్యుడీషియల్ కాలనీ, సింహాచలం వీధి 35 గజాలు, అల్లు అప్పలనారాయణ నగర్, పాత మసీదు సందు ప్రాంతాలలో వాటర్ ప్రాబ్లమ్ విపరీతముగా వున్నది. ఈ ప్రాంతం పేద ప్రజలు నివసించే ప్రాంతం. రోజుకి ఒక అరగంట లేదా గంట మాత్రమే నీరు వదులుతున్నారని ప్రజలు చాలా కోపంగా వున్నారు. మహంకాళమ్మ గుడి సందులో చివర కుడి వైపున ఆశ్రమమ్ దగ్గర నీరు అసలు రావడం లేదు. ప్రజలకు కనీసం బోరింగ్ పంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. కనుక కంసాలిపేటలో 3 బోరింగ్ పంపులు, పాత రాజరాజేశ్వరీపేటలో 14 బోరింగ్ పంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

160/490- విజయవాడ నగర ప్రజలు రాబోవు వేసవి కాలం మంచినీటి సమస్యలకు, ఇబ్బందులకు గురికాకుండా నివారించుటకు ఈ క్రింది చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

1) నగరంలో అన్ని రిజర్వాయర్ల నుండి మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు పాటించాలనీ, రిజర్వాయర్లు పూర్తిగా నిండునట్లు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదన.
2) నగర శివారు ప్రాంతాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరాకు తగు ట్యాంకర్ల ఏర్పాటు చేపట్టాలని ప్రతిపాదన.
3) వాటర్ పంపింగ్ బూష్టర్ల వద్ద జనరేటర్ల ఏర్పాట్లు, అదనపు మోటర్ల ఏర్పాటు చేపట్టాలని ప్రతిపాదన.
4) కొండ ప్రాంతాలు, నగర శివారు ప్రాంతాలలో కొత్త బోరింగ్ పంపులు అవసరమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలనీ మరియు పాడైన బోర్ల రిపేర్లు చేపట్టాలని ప్రతిపాదన.
5) వేసవి కాలం అవసరరీత్యా అధికారులతో అందరు కార్పోరేటర్లతో వేసవి నీటి సమస్యలపై సమీక్షా సమావేశాలు ఏర్పాటుచేసి తగుచర్యలు చేపట్టాలని ప్రతిపాదన.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

161/491- ఆకుల రాజేశ్వర రావు రోడ్డు నుండి ఆర్.టి.సి. వర్కు షాపు రోడ్డు వరకు లింకు రోడ్డు. దీనికి సి.సి. రోడ్డు గాని, లేదా తారు రోడ్డు గాని వేయవలసినదిగా ప్రతిపాదన.

162/492- నేషనల్ హైవే రోడ్డు నుండి మానవ మందిరం వరకు పడమర వైపున గల లింకు రోడ్లు సి.సి. మరియు తారు రోడ్లు నిర్మించటం జరిగినది. సైడు డ్రైన్లు, కల్వర్టు డౌన్ అయినవి. కానీ యు.జి.డి. పనుల వలన మధ్యలో త్రవ్వకాలు జరిగినవి. వాటికి మరమ్మత్తులు చేపట్టలేదు. కావున వెంటనే మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

163/493- 27వ డివిజన్‌లోని చర్చి రోడ్డు కొంత భాగం సి.సి. రోడ్డు, కొంత భాగం తారు రోడ్డు వున్నది. దానిలో కార్పోరేషన్ వారు అండర్ గ్రౌండ్ డ్రైనేజికి మొత్తం త్రవ్వి అలాగే వదిలివేసినారు. వాటికి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

164/494- 27వ డివిజన్ నందు గల ఆకుల రాజేశ్వర రావు రోడ్డు నుండి కోళ్ళఫారం రోడ్డు వరకు సి.సి. రోడ్డు గాని లేదా తారు రోడ్డు గాని వేయవలసినదిగా ప్రతిపాదన.

165/495- 27వ డివిజన్‌లోని ముస్లింల పవిత్రమైన బరియల్ గ్రౌండుకు మొత్తం కాంపౌండు వాల్ పూర్తి స్థాయిలో విరిగిపడిపోయినది. కావున, దానిని పున:నిర్మించవలసినదిగా మరియు వర్షంవస్తే పూర్తిగా నీరుచేరి అధ్వాన్నంగా వుంటుంది. కావున, మట్టి తోలించి దానితో మెరక చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

166/496- 27వ డివిజన్‌లోని నేషనల్ హైవే-9 ఉత్తరం క్రాంబే రోడ్డు, దక్షిణం ముస్లిమ్ రోడ్డు గల నాలుగు రోడ్ల జంక్షన్‌కు "బిలాల్ సెంటర్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి.వి.నరసింహారావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

167/497- కృష్ణలంక ప్రాంతంలో 4 లైన్స్ వేస్తున్నందున, 22, 23, 24 డివిజన్‌ల ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా సబ్-వేలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

168/498- కృష్ణలంకలో అతి పురాతనంగా వున్న పుష్కర ఘాట్ (పాత పోలీస్ స్టేషన్ రోడ్డు, మెట్ల బజారు రోడ్డు, కోదండ రామాలయం రోడ్డు, పాత పోస్టాఫీస్ రోడ్డు) పుష్కరాలలో భాగంగా మెట్లను ఆధునీకరించి కృష్ణలంక ప్రజలకు మరియు విజయవాడ ప్రజలకు ఉపయోగపడు విధంగా ఘాట్‌లను ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

169/499- జనవరి నెలలో ఇచ్చిన కొత్త రేషన్ కార్డులు తప్పుల తడికగా వున్నాయి. అలాగే కుటుంబ సభ్యుల పేర్లు చాలా వరకు అన్ని కార్డులలో నమోదు కాలేదు. వాటిని సరిచేసి ప్రజలకు కుటుంబ సభ్యుల పేర్లు సక్రమంగా జతపరచి సరిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

170/500- 23, 24, 22, 15, 16, 14 డివిజన్‌లకు సంబంధించి ఎయిర్ టెక్ వ్యాన్ (డ్రైనేజీకి సంబంధించినది) ప్రతి రోజు కృష్ణలంక ప్రాంతంలో మెషిన్ సరిగా పనిచేయక కృష్ణలంక ప్రజలు అనేక ఇబ్బందులుపడుచున్నారు. కావున, ఆ పాత ఎయిర్ టెక్ మెషీన్ స్థానంలో కొత్త మెషీన్‌ను కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అదే విధముగా పాత మెషీన్ సామర్థ్యము 160 LPM వుంది. దాని స్థానంలో 240 LPM సామర్థ్యం గల మెషీన్ ఇప్పించి దానికి సిబ్బందిని కూడా పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

171/501- ఖుద్దూస్‌నగర్ ఆరు పంపుల బావి రోడ్డు చివర బాప్టిస్ట్ చర్చి దగ్గర ప్రజల సౌకర్యార్థం ఒక పబ్లిక్ ట్యాప్ వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

172/502- 48వ డివిజను మీసాల రాజారావు బ్రిడ్జి మొదలుకొని 41వ డివిజను ఏలూరులాకుల వరకు అనుసంధానం చేస్తూ వాకింగ్ ట్రాక్‌ని 4.80 లక్షలు శాంక్షను చేసినారు. కౌన్సిల్ ఆమోదం కూడా అయినది. యింత వరకు కార్యరూపం దాల్చలేదు. వెంటనే పని ప్రారంభించగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

173/503- నగరపాలక సంస్థ ప్రతి డిపార్టుమెంటు టెక్నాలజీని ఉపయోగిస్తున్న నేపథ్యంలో టెక్నాలజీ అవగాహన అందరికి సముచితము కనుక కార్పోరేటర్స్ అందరికి Tabs provide చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

174/504- రాష్ట్ర ప్రభుత్వము మంజూరు చేసిన SC, ST సబ్-ప్లాన్ నిధులు మూడు నియోజక వర్గాల్లో న్యాయంగా ఖర్చు పెట్టాలి. కాని తూర్పు, సెంట్రల్‌కే ప్రాధాన్యత యిస్తూ పశ్చిమ నియోజక వర్గమును వదిలివేయడం సమంజసం కాదని గుర్తుచేస్తూ పశ్చిమ నియోజక వర్గ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించవలసినదిగా, అభివృద్ధి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

175/505- నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు గత 15 సం.ములుగా నగరపాలక సంస్థను నమ్ముకొని వున్నారు. వారి జీవనోపాధికి నష్టం కల్గించే విధంగా ప్రైవేట్ కాంట్రాక్టర్లతో యాంత్రీకరణ చేయడం చాలా అన్యాయం. కనుక రాష్ట్ర ప్రభుత్వం GO Ms.No.279ను వెంటనే రద్దుపరచి పారిశుద్ధ్య కార్మికుల జీవనోపాధికి నష్టం కల్గకుండా చూడాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

176/506- విజయవాడ నగర పరిధిలో అనేక ప్రాంతాలలో నగరపాలక సంస్థకు చెందిన స్థలాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటుచేస్తూ విలువైన స్థలాలు APSEB వారు స్వాధీనపరచుకుంటున్నారు. నగరంలో అవసరమైన చోట్ల కొత్తగా కరెంటు స్థంభాలు ఏర్పాటు చేయుటకు నగరపాలక సంస్థ స్తంభాల సంఖ్యకు అనుగుణంగా డిపాజిట్ చెల్లించనిదే స్తంభం ఏర్పాటు చేయబడుట లేదు. కావున నగరపాలక సంస్థ స్థలాలు విలువకు అనుగుణంగా APSEB వారు కూడా కొత్త స్తంభాల ఏర్పాటుకు డిపాజిట్ నగరపాలక సంస్థ నుండి చెల్లించకుండానే తగిన కొత్త స్తంభాల ఏర్పాటుకి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

177/507- 18వ డివిజన్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు రోడ్డు లేకపోవుట చేత స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. గతంలో కూడా కౌన్సిల్‌లో ఈ సబ్జెక్టు గురించి మాట్లాడం జరిగినది. కానీ ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. కావున, ప్రజల యొక్క ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఈ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల్పై చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

178/508- 18వ డివిజన్‌కు విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగం వారు ఇచ్చిన హద్దుల ప్రకారంగా కాకుండా 24వ డివిజన్ క్రింద 220 ఓట్లు లక్ష్మీనగర్‌లో వున్నవి. కావున వాటిని మీరు ఇచ్చిన హద్దుల ప్రకారం 18వ డివిజన్ నందు కలుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

179/509- 18వ డివిజన్‌లో ఉన్నటువంటి లక్ష్మీనగర్‌లో గల కొన్ని డోర్ నెంబర్లు 13వ డివిజన్‌లో కూడా అవే నెంబర్లు ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగం వారు ఇచ్చిన MAP ప్రకారం లక్ష్మీనగర్ 18వ డివిజన్‌నకు సంబంధించినదిగా నిర్ధారించడం జరిగినది. కావున అధికారులు తక్షణమే చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

180/510- 57వ డివిజన్ నందు పోలీస్ స్టేషన్ ప్రక్కన పార్కులో రైతు బజారు పెట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

181/511- 57వ డివిజన్ నందు డోర్ నెం.77-18/11, 77-9-19, 77-9/1-6ఎ, 77-33-11, 77-33/1-1ఎ, 77-21/1-6, 77-28-9, 77-27-12, 77-38-1, 77-60-10 ఈ డోర్ నెంబర్లు గల స్థలాలలో కల్వర్టు పోయినవి. వాటిని కట్టించమని కోరుతూ ప్రతిపాదించడమైనది.

182/512- 57వ డివిజన్ నందు ప్రశాంతినగర్‌లో వున్న మొత్తం రోడ్లకుగాను అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు కళ్యాణ మండపము వున్న రోడ్డు పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

183/513- 57వ డివిజన్ నందు ప్రశాంతినగర్ 1, 2, 3, 4 లైన్లలో సగం సగం రోడ్లు వేశారు. అవి పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

184/514- 57వ డివిజన్ నందు ప్రశాంతినగర్‌లో అనేక ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు వున్నందున దోమలు విపరీతంగా వుంటున్నాయి. విషపూరిత పాములు, కీటకములు వున్నందున ప్రజలు భయ భ్రాంతులకు గురిఅవుతున్నారు. కనుక వాటిని తొలగించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

185/515- 57వ డివిజన్‌కి ఆనుకొని వున్న పైపుల రోడ్డు సెంటర్‌కు ఎన్.టి.ఆర్. సర్కిల్‌గా నామకరణం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

186/516- 57వ డివిజన్ నందు ఎల్.బి.యస్.నగర్, పటేల్‌నగర్ నందు 100 గజాలలోపు ఆక్రమణలలో వున్న ఇళ్ళకు 296 జి.ఓ. ప్రకారము పట్టాలు ఇప్పించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

187/517- మెట్లు రిపేరు చేయవలెను -
10-4-73 డోర్ నెంబరు నుండి 10-4-77, రాంపిళ్ళ సామ్రాజ్యం

188/518- కాలువ రిపేరు చేయవలెను -
10-13-187, కలువకొల్లు నరసింహారావు ఇంటి వద్ద నుండి 10-4-76 డోర్ నెంబర్ వరకు కాలువలు రిపేరు చేయవలెను.

189/519- 10-14-9 నుండి 10-14-18, 10-14-23 వరకు సంపర శ్రీనివాస రావు ఇంటి దగ్గర నుండి బోరు పంపు వరకు మెట్లు, కాలువలు, మరమ్మత్తులు చేయవలెను. అలుమూరి కొండ ఇంటి వద్ద రోడ్డు రిపేరు చేయవలెను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

190/520- విజయవాడ కార్పోరేషన్‌లో టీచర్ పోస్టుల ఖాళీలను వేరే మున్సిపాలిటీల నుండి, జిల్లాల నుండి వచ్చు దరఖాస్తులను గతంలో కౌన్సిల్ ఆమోదం ప్రకారం వారికి విజయవాడ నందు పోస్టింగ్‌లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ పరిపాలన చేసిన గత 2 సం.ముల క్రితం విడుదలైన జి.ఓ. నెం.68, తేది: 19-01-2010 ప్రకారం ఇప్పుడు ఆ టీచర్ పోస్టులను భర్తీ చేయడం కుదరదు అనడం సరికాదు. కావున, ఇప్పుడు ఈ కౌన్సిల్ ఏర్పడిన 2 సం.ముల నుండి టీచర్ పోస్టులకు కౌన్సిల్ ఆమోదము తెలుపుచున్నది. కనుక, కౌన్సిల్ ఆదేశాలను, సూచనలను తప్పక అనుసరించాలని ప్రతిపాదించుచున్నాను.

****

**ది.29-01-2016 శుక్రవారం ఉదయము గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

191/521- విజయవాడ నగరపాలక సంస్థ చట్టము, 1981లోని సెక్షను - 5A ప్రకారము వర్క్సు కాంట్రాక్టులకు సంబంధించి పరిపాలనా అనుమతి మంజూరు చేయుటకు కమీషనరు గారికి రూ.20 లక్షల వరకు, స్థాయీ సంఘము వారికి రూ.50 లక్షల వరకు మరియు కార్పోరేషన్ (కౌన్సిల్) వారికి రూ.200 లక్షల వరకు అధికారము కల్పించబడినది.

కానీ, రాష్ట్ర విభజన అనంతరము అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించి దాదాపుగా రాష్ట్ర పరిపాలనను విజయవాడ నుంచే నిర్వహించుచున్నందుననూ, వివిధ అభివృద్ధి పనులను పెద్ద మొత్తములో ఖర్చుచేసి త్వరితగతిన చేపట్టవలసియున్నందున రూ.200 లక్షలు పైబడిన పనులు చేపట్టుటకు పరిపాలనా అనుమతిని ప్రభుత్వము నుండి పొందుటకు జరుగు జాప్యమును నివారించుటకుగాను మరియు పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ చట్టము, 1981లోని సెక్షను-5A నందు నిర్దేశించిన ఆర్థికపరమైన హద్దులను గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టము, 1955 నందు వర్క్సు కాంట్రాక్టులు నిర్వహించుటకు కల్పించబడిన విధముగా కమీషనరు గారికి రూ.50 లక్షల వరకు, స్థాయీ సంఘము వారికి రూ.200 లక్షల వరకు మరియు

కార్పోరేషన్ (కౌన్సిల్) వారికి రూ.500 లక్షల వరకు పెంచుటకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వము వారిని కోరుటకుగాను కౌన్సిలు వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C6-100894/2016)

192/522- టౌన్ సర్వేయరు గారు సూర్యారావుపేటలోని నర్శింహనాయుడు వీధికి వెంకటరత్నం వీధికి మధ్య ఎన్.టి.ఎస్. నెం.1464, వార్డు నెం.9, బ్లాకు నెం.23 లోని స్థలము " మున్సిపల్" స్థలంగా రికార్డు అయి వున్నట్లు సదరు 6'-0" అడుగుల కన్సర్‌వెన్సీ లేన్‌గా మొత్తం 514 చ.గ.లు వున్నట్లు రిమార్కులు వ్రాసియున్నారు. సదరు "కన్సర్‌వెన్సీ లేన్" మొత్తం 26 మంది ఆక్రమించుకుని వున్నారు.

ఇందుపై విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి. చట్టములోని సెక్షన్లు 401(1), 402(1) మరియు 406 మరియు 636 ప్రకారము నోటీసులు జారీచేసి కొన్ని ఆక్రమణలు తొలగించడమైనది. సూర్యారావుపేటలోని గోవిందరాజులు నాయుడు వీధి మరియు వెంకటరత్నం వీధి మధ్య వున్న సదరు 6'-0" అడుగుల కన్సర్‌వెన్సీ లేన్ నిరుపయోగంగా వున్నది మరియు కొంత మంది ఆక్రమించుకొనియున్నారు. సదరు లేన్ ప్రక్కన వున్న భవన / స్థల యజమానులు సదరు కన్సర్‌వెన్సీ లేన్ స్థలము రీజనబుల్ రేటు విజయవాడ నగరపాలక సంస్థ నిర్ణయించిన ఎడల కొనుగోలు చేయగలమని ధరఖాస్తులు సమర్పించివున్నారు. గతంలో విజయవాడ నగరపాలక సంస్థ వారు గవర్నరుపేట లోని కన్సర్‌వెన్సీ లేన్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల నెం.54, ది.10-1-2008 ప్రకారం అమ్మకం చేయబడినది. ప్రస్తుతం సూర్యారావుపేటలోని కన్సర్‌వెన్సీ లేన్ స్థలము ప్రస్తుత బేసిక్ రిజిష్ట్రేషన్ విలువ ప్రకారం చ.గ. రూ.60,000/-లుగా వున్నది. సదరు విలువ ప్రకారం విక్రయించిన ఎడల రూ.3,08,40,000/- ఆదాయం వచ్చును.

ఇందుపై సదరు కన్సర్‌వెన్సీ లేన్ స్థలము జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు ప్రకారము అమ్మకం చేయుటకు గాను ప్రతిపాదనను జిల్లా కలెక్టరుగారు స్పెషల్ ఆఫీసరుగా వున్నప్పుడు కౌన్సిల్ ముందుంచగా సదరు ప్రతిపాదన ఆమోదం పొందకముందే అప్పటి జిల్లా కలెక్టరు గారు బదిలీ అగుట వలన ఈ అంశము పెండింగులో వున్నది.

అయితే సదరు కన్సర్వెన్సీ లేన్ స్థలము పబ్లిక్ ఆక్షన్ ద్వారా విక్రయించిన ఎడల హెచ్చు ఆదాయం వచ్చుటకు అవకాశం వున్నందున పబ్లిక్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు ప్రతిపాదించబడినది.

కావున సూర్యారావుపేట గోవిందరాజులు నాయుడు వీధి, వెంకటరత్నం వీధి మధ్యన వున్న 6'-0" అడుగుల కన్సర్‌వెన్సీ లేన్ స్థలము 514 చ.గ.లు పబ్లిక్ ఆక్షన్ ద్వారా ప్రభుత్వం వారి అనుమతికి లోబడి అమ్మకం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-118231/11)

193/523- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా హెచ్చు ఆదాయం పొందుటకు గాను ప్రైవేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది.

ప్రభుత్వము వారి రాష్ట్ర ప్రకటనల పన్ను పాలసీపై తుది నిర్ణయం తీసుకొనియుండనందున తిరిగి ది. 1-4-2014 నుండి 31-3-2015 ఒక సంవత్సరము వరకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా M/s ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి రూ.9.0 కోట్లకు ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు ఇవ్వబడినది. సదరు కాంట్రాక్టు ప్రకారం M/s ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నెలకు రూ.75,00,000/- (డెబ్బై ఐదు లక్షల రూపాయలు) చొప్పున మొత్తం రూ. 9.0 కోట్లు చెల్లించియున్నారు.

M/s. ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు కాల పరిమితి ది.31-3-2015తో ముగిసియున్నది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకటనల పన్ను పాలసీపై ఎటువంటి నిర్ణయం తీసుకొనియుండలేదు. కావున మరియొక సంవత్సర కాలానికి అనగా ది.1-4-2015 నుండి 31-3-2016 వరకు ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు కొరకు రూ.18.00 కోట్లు అప్‌సెట్ విలువగా నిర్ణయించి ది.18-3-2015న టెండరు నోటిఫికేషన్ ఈనాడు, హిందూ దిన

పత్రికలలో రాష్ట్ర ఎడిషన్స్ లో ప్రచురించగా ఈ క్రింది తెలిపిన సంస్థల వారు టెండర్ షెడ్యూల్స్ కొనుగోలు చేసియున్నారు.

1. M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ.
2. M/s. ప్రకాష్ మీడియా కార్పొరేషన్, విజయవాడ.
3. అనీల్ పబ్లిసిటీస్, మచిలీపట్నం.
4. సైనా అవుట్‌డోర్ మీడియా, విజయవాడ.

అయితే టెండర్స్ దాఖలు చేయుటకు చివరి రోజు ది.27-3-15 వరకు ఏ ఒక్క సంస్థ టెండర్లు దాఖలు చేసియుండలేదు.

విజయవాడ నగరములోని ప్రకటనల పన్ను వసూలుకు ఒక సంవత్సరము కాంట్రాక్టు ఇచ్చుటకు టెండర్లను రూ.18.00 కోట్లకు పిలువగా ప్రకటనల సంస్థలు ఎవరూ టెండర్స్ దాఖలు చేసియుండనందున ప్రకటనల బోర్డులను క్రమ పద్ధతిలో ఏర్పాటుకు జోన్స్ గా నిర్ణయించి వాస్తవ ఆదాయం మదింపు చేయుటకు సర్వే నిర్వహిస్తున్నందున మూడు నెలలకు అనగా ది.1-4-15 నుండి ది.30-6-15 వరకు M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 11% పెంపుదలపై (3 నెలల విలువ రూ.2,49,75,000/-) కాంట్రాక్టు పొడిగింపు కౌన్సిల్ వారి తీర్మానం నెం.94, తేది. 7-5-2015 ప్రకారము కాంట్రాక్టు ఇవ్వడం జరిగినది.

తిరిగి నగరములోని ప్రకటనల పన్నును సర్కిల్ వారీగా చిన్నచిన్న బిడ్డర్లను ఆహ్వానించుటకుగాను మూడు సర్కిల్స్‌కు విడివిడిగా రూ.15.00 కోట్లకు నవంబర్ 2015 లో రెండవసారి టెండర్స్ పిలువగా ఎవ్వరూ బిడ్స్ దాఖలు చేసియుండలేదు.

ప్రభుత్వం వారి ప్రకటనల పన్ను విధానం ఇంకనూ ఆమోదం పొందియుండలేదు. మరియు స్ట్రీట్ ఫర్నిచర్ (విజయవాడ నగరమునకు ప్రకటనలపై మాస్టర్ ప్లాను రూపొందించుట) టెండర్స్ ప్రక్రియ మూడు నెలలు సమయం పట్టును.

కావున M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కాంట్రాక్టును ది.31-3-2016 వరకు నెలకు రూ.83,25,000/-ల చొప్పున ది.1-7-2015 నుండి ది.31-3-2016 వరకు మొత్తం రూ.7,49,25,000/- లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు పొడిగింపుపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-163030/10)

194/524- ముఖ్య కార్యదర్శి, పట్టణాభివృద్ధి మరియు అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ (M.A.& U.D Dept) ది.15-12-15 గల మెమో నెం.77249/H2/2014లో భారత ప్రభుత్వం అర్బన్ డెవలెప్‌మెంట్ అండర్ సెక్రటరీ నెం. K.14011/V.3/2015, U.T.V ది. 16-11-15 గల లేఖను జతపరచుచూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు చేపట్టినందున భారత ప్రభుత్వం వారు విజయవాడ సిటీని మెట్రోపాలిటన్ ఏరియాగా ఏదైనా నోటిఫై చేసియున్నారా లేదా? విజయవాడ సిటీ మెట్రోపాలిటన్ సిటీగా నోటిఫై చేసిన ఎడల ఒక కాపీ నోటిఫికేషన్ భారత ప్రభుత్వం వారికి తదుపరి చర్యలు నిమిత్తం పంపవలసినదిగా కోరివున్నారని కావున విజయవాడ నగరపాలక సంస్థ వారిచే విజయవాడ సిటీని మెట్రోపాలిటన్ ఏరియాగా నోటిఫై చేయవలసినదిగా ప్రభుత్వం వారికి ఏదైనా ప్రతిపాదనను పంపినారా? లేదా? అని, లేనట్లు అయితే సమగ్ర ప్రతిపాదనను అవసరమయిన వివరాలతో ప్రభుత్వం వారికి తదుపరి చర్య నిమిత్తం పంపవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై నెం. G2-159872/15 ది.31-12-15 గల లేఖ ద్వారా విజయవాడ సిటీ మెట్రోపాలిటన్ సిటీగా ఏరియా నోటిఫై చేసియుండలేదని మెట్రోరైల్ ప్రాజెక్టు అమలు చేయుటకు విజయవాడ నగర చుట్టు ప్రక్కల ఈ క్రింద తెలిపిన గ్రామాలకు మెట్రోపాలిటన్ ప్రాజెక్టు కమిటీ ఏరియాలో కలుపుటకు కౌన్సిలు వారి ఆమోదమునకు లోబడి డ్రాఫ్టు నోటిఫికేషన్ ప్రభుత్వం వారికి పంపడమైనది.

1. విజయవాడ నగరపాలక సంస్థ ఏరియా
2. విజయవాడ రూరల్ మండల ఏరియా

**ఎ. గన్నవరం వైపు:**

1. రామవరప్పాడు
2. ప్రసాదంపాడు
3. ఎనికేపాడు
4. నిడమానూరు
5. దోనె ఆత్కూరు
6. గూడవల్లి
7. కేసరపల్లి
8. బుద్ధవరం
9. గన్నవరం

**బి) పెనమలూరు వైపు:**

1. కానూరు
2. పోరంకి
3. తాడిగడప
4. యనమలకుదురు
5. పెనమలూరు

**సి. గొల్లపూడి వైపు**

1. గొల్లపూడి
2. జక్కంపూడి

**డి. నూజివీడు వైపు:**

1. నున్న
2. పాతపాడు
3. అంబాపురం

కావున విజయవాడ నగరములో మెట్రోరైల్ ప్రాజెక్ట్ అమలు చేయుటకుగాను భారత ప్రభుత్వం వారు తెలిపిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు కోరిన విధంగా విజయవాడ సిటీ మెట్రోపాలిటన్ సిటీగా నోటిఫై చేయుటకు పైన తెలిపిన గ్రామాలకు విజయవాడ మెట్రోసిటీలో విలీనం చేయుటకు డ్రాఫ్టు నోటిఫికేషన్‌ను ఆమోదం కొరకు రాష్ట్రప్రభుత్వం వారికి పంపుచూ ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు మరియు పై ప్రతిపాదనను ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి2-159872/15)

195/525- గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్రమోడి గారు న్యూ ఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరుగారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్స్ స్థానములో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీవారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి పై సర్కిల్-3 నందు SI-8వ డివిజన్‌లో ఫిష్ మార్కెట్, SI-18వ డివిజన్‌లో కృష్ణలంకలో రెండు చోట్ల, IGM స్టేడియము SI- 14వ డివిజన్ మరియు చుట్టుగుంట SI-1వ డివిజన్‌లలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారి అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-3 పరిధిలో పైన చెప్పిన 5 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.94,00,000/- సొమ్ము అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విజయవాడ నగరములో 100 సీట్ల కమ్యూనిటీ టాయిలెట్లు కొరకు G.O.Rt. No.185, dt.20-03-2015న మంజూరు చేసిన రూ. 65 లక్షలు ఖర్చు చేయుటకు మరియు మిగిలిన సొమ్ము రూ.29 లక్షలు నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది.
(Rc. V1-154616/2015)

196/526- గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్రమోడిగారు న్యూఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరుగారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్ స్థానములో "నమ్మ" తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీవారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి పై సర్కిల్-1 నందు గుజ్జారి యల్లారావు మునిసిపల్ మార్కెట్ చిట్టినగర్ SI- 24వ డివిజన్ మరియు DSRM హైస్కూలు, విద్యాధరపురం SI-20వ డివిజన్‌నందు రెండు ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారి అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-1 పరిధిలో పైన చెప్పిన 2 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.64,95,000/- అక్షరాల అరువది నాలుగు లక్షల తొంబై అయిదు వేల రూపాయిలు సొమ్ము అవసరమైనందున ఆ సొమ్మును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది. (Rc. V1-154612/2015)

197/527- గౌరవ భారతదేశ ప్రధాన మంత్రిగారైన శ్రీ నరేంద్ర మోడిగారు న్యూఢిల్లీలో స్మార్ట్ సిటి మరియు అమృత్‌పై జరిగిన కాన్ఫరెన్స్ సదస్సు నందు "నమ్మ" తరహా టాయిలెట్‌లను నేషనల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా అభివర్ణించుట జరిగినది. దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరు గారు విజయవాడ నగరములో పాడైపోయిన టాయిలెట్స్ స్థానములో "నమ్మ" తరహా టాయిలెట్‌లను నిర్మించుట కొరకు నమ్మ కంపెనీ వారితో CMOH గారిని సర్వే జరిపి రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు నమ్మ కంపెనీవారితో కలిసి నగరములోని మూడు సర్కిల్స్‌నందు సర్వే జరిపి పై సర్కిల్-2 నందు పెజ్జోనిపేట, SI- 36వ డివిజన్, అరండల్ పేట, SI- 19వ డివిజన్ మరియు పూర్ణానందపేట SI- 31వ డివిజన్‌లలో నమ్మ తరహా టాయిలెట్లు ఏర్పాటు చేయుట కొరకు నమ్మ కంపెనీ వారి అంచనాలను సమర్పించియున్నారు.

కావున సర్కిల్-2 పరిధిలో పైన చెప్పిన 3 ప్రదేశములలో నమ్మ తరహా టాయిలెట్‌లను నిర్మించుటకు సుమారు రూ.1,01,55,000/- అక్షరాల ఒక కోటి ఒక లక్ష యాబది ఐదు వేల రూపాయిలు సొమ్ము అవసరమైనందున ఆ సొమ్మును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుట కొరకు మరియు సదరు పనిని "e" ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ తగు ఆదేశముల కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది. (Rc. V1-154614/2015)

198/528- విజయవాడ నగరములోని సర్కిల్-2 సెంట్రల్ నియోజక వర్గము పరిధిలోని సిమెంటు రోడ్లు, తారు రోడ్లు, డ్రయిన్లు, వాటర్ సప్లయి లైన్లు, యు.జి.డి. లైన్లు మరియు బిల్డింగ్ పనులు ఎస్.సి. / ఎస్.పి. ప్లాన్ క్రింద చేపట్టుటకు అంచనాలు రూపొందించి పనులు చేపట్టుటకు టెండర్లు పిలుచు నిమిత్తము.

గవర్నమెంటు వారి ఉత్తర్వుల ప్రకారము నెం.9092/2014/B3-36 డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్,హైదరాబాదు, తేది: 31.12.2015.

పైన తెలిపిన ఉత్తర్వుల ప్రకారము పై అధికారుల సూచనలను అనుసరించి ఈ క్రింది తెలిపిన వివిధ పనులను

| వరుస నెం. | పని వివరము | అంచనా రూ.లక్షలలో |
|---|---|---|
| 1. | 53వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ నందు ట్రెయినింగ్ రిజర్వ్ సెంటర్ నిర్మించుట. | 74.73 |

పై అధికారుల సూచనలను అనుసరించి సదరు పైన తెల్పిన జి.ఓ. ననుసరించి పనులు మంజూరు కాబడినవి, సదరు విషయమును కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E11-101634/2016)

199/529- భారత ప్రభుత్వము వారు అమృత్ పథకము క్రింద మౌళిక సౌకర్యములు మెరుగుపరుచుటకు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణముగా వసతుల కల్పన ప్రాధాన్యతా క్రమములో ఈ క్రింద చూపిన విధముగా నిర్ణయించబడినది:

1. మంచినీటి సరఫరా
2. భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థ
3. స్ట్రామ్ వాటర్ డ్రెయిన్స్
4. అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్

పైన తెలిపిన వసతులతోపాటు పార్కుల అభివృద్ధి కూడా తప్పక చేపట్టవలసినదిగా భారతప్రభుత్వము వారు నిర్ణయించడమైనది.

ఇందు నిమిత్తం విజయవాడ నగరపాలక సంస్థ వారు తయారు చేసి సమర్పించిన సర్వీస్‌లెవెల్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్స్ ఆధారముగా APUFIDC మరియు స్టేట్ మిషన్ డైరక్టరేట్, అమృత్ వారు 2015-16 సంవత్సరమునకు సంబంధించి రాష్ట్ర వార్షిక ప్రణాళిక (State Annual Action Plan) ను తయారుచేసినారు. సదరు వార్షిక ప్రణాళికను ది.21-10-2015న జరిగిన సమావేశము నందు 2015-16 సంవత్సరమునకు సంబంధించి విజయవాడ నగర వార్షిక ప్రణాళికను ఈ క్రింద చూపిన విధముగా ఆమోదించడమైనదని మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి లేఖ నెం.1495/APUFIDC/ AMRUT / 2015, తేది.10.11.2015 ద్వారా తెలియజేసినారు.

| క్రమ సంఖ్య | పని వివరము | కేటాయించబడిన మొత్తము రూ ॥ కోట్లలో |
|---|---|---|
| 1 | మంచినీటి కుళాయి కనెక్షనుల ఏర్పాటు కొరకు | 22.50 |
| 2 | మంచినీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ లైన్లు మరియు కుళాయి కనెక్షనుల ఏర్పాటు కొరకు | 50.00 |
| 3 | పార్కుల అభివృద్ధి కొరకు | 1.00 |
| | **మొత్తము** | **73.50** |

అమృత్ గైడ్ లైన్స్ ప్రకారము విజయవాడ నగర జనాభా 10 లక్షలు కంటే ఎక్కువగా వుండుటవలన ప్రాజెక్ట్ ఖర్చు నందు 1) 33 1/3 శాతము కేంద్ర ప్రభుత్వ నిధులు 2) 20 శాతమునకు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులు 3) 46 2/3 శాతము నిధులను నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

ది. 21-09-2015 న జరిగిన స్టేట్ లెవెల్ హై పవర్ స్టీరింగ్ కమిటీ (SHPSC) స్థానిక సంస్థలు వారి వాటాను సమకూర్చుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వ సహాయము పొందవచ్చునని లేదా ఈ క్రింది పద్ధతులలో సమకూర్చుకొనవలసినదిగా తీర్మానము చేసియున్నారు.

i) స్థానిక సంస్థల ఆదాయము సరిపడ వున్న యెడల వారి స్వంత నిధుల ద్వారా వారి వాటాను సమకూర్చుకొనుట.

ii) 14 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా స్థానిక సంస్థల వాటాను సమకూర్చుకొనుట.

iii) పై రెండు పద్ధతుల ద్వారా స్థానిక సంస్థల వాటా సమకూరని యెడల రాష్ట్ర ప్రభుత్వ సహాయం తీసుకొనుట ద్వారా వారి వాటాను సమకూర్చుకొనుట.

తదుపరి స్టేట్ లెవల్ హై పవర్ స్టీరింగ్ కమిటీ వారు పై విధముగా తెలియజేస్తూ స్థానిక సంస్థలు ఈ ప్రాజెక్ట్ చేపట్టుటకు తగిన సామర్థ్యము లేని యెడల సంబంధిత ప్రత్యేక సంస్థలు అనగా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ / A.P. అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లాంటి సంస్థల ద్వారా ప్రాజెక్ట్‌ను చేపట్టుటకు కౌన్సిల్ తీర్మానము పొంది స్థానిక సంస్థ, ప్రాజెక్ట్ చేపట్టు సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య ట్రై ఫార్మెట్ మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (MoU) చేసుకొనవలసియున్నది.

తదుపరి మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము స్థానిక సంస్థల పరిధిలో 19 లక్ష్యాలు (మైల్ స్టోన్స్), రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో 17 లక్ష్యాలు మరియు స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తముగా 18 లక్ష్యాలతో 11 రంగాలలో సంస్కరణలు చేపట్టవలసియున్నది.

పై తెలిపిన సంస్కరణలు నిర్ణీత కాల పరిధిలో అమలుచేయుటకు అంగీకారము తెలుపుతూ కౌన్సిల్ వారి ఆమోదము తెలుపవలసియున్నది.

తదుపరి మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము పట్టణ సంస్కరణలు అమలుచేయుటకు, ప్రాజెక్ట్ చేపట్టుటకు స్థానిక సంస్థలు విస్తృత స్థాయిలో సామర్థ్యము (ఇండివిడ్యువల్ మరియు ఇన్‌స్టిట్యూషనల్ కెపాసిటీ బిల్డింగ్) పెంపొందించు కొనవలసియున్నది.

అమృత్ మార్గదర్శకాల ప్రకారం ఈ క్రింద చూపిన విభాగములు నిర్ణీత కాల పరిమితిలో శిక్షణ, విధుల నిర్వహణలో గుర్తింపు, శిక్షణ ద్వారా వ్యక్తిగత సామర్థ్యము పెంపుదల మరియు మానిటరింగ్ సామర్థ్యం పెంపుదల కొరకు కౌన్సిల్ వారు అనుమతి తెలుపవలసియున్నది.

| క్రమ సంఖ్య | డిపార్ట్మెంట్ పేరు |
|---|---|
| 1 | ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు |
| 2 | ఫైనాన్స్ డిపార్ట్మెంట్ |
| 3 | ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ |
| 4 | టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ |
| 5 | అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ |

కావున పై తెలిపిన విషయములలో ఆమోదము కొరకు ఈ క్రింది విషయములు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

1. ప్రాజెక్ట్ ఖర్చు నందు 46.67% నిధులు విజయవాడ నగరపాలక సంస్థ స్వంత నిధుల ద్వారా కానీ, 14 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కానీ, లేదా ఈ రెండు పద్ధతుల ద్వారా స్థానిక సంస్థల వాటా సమకూరని యెడల రాష్ట్ర ప్రభుత్వ సహాయం తీసుకొనుట ద్వారా కానీ, వారి వాటాను సమకూర్చుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదము.

2. 2015-16 సంవత్సర రాష్ట్ర వార్షిక ప్రణాళిక నందు విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించిన రూ॥ 73.50 కోట్ల విలువ గల పనులు చేపట్టుటకు అవసరమగు సమగ్ర పథక నివేదికలను తయారు చేయవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు మంచినీటి సరఫరా వ్యవస్థ, భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ మరియు అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్ అంతరాల పై డి.పి.ఆర్‌లు తయారు చేయుటకు స్థాయి సంఘం నెం.340, తేది. 20.03.2015 వారి అనుమతితో టెండరు పద్ధతిపై M/s.NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నియమించుటమైనది. కావున ఈ పథకమునకు సంబంధించిన సమగ్ర పథక నివేదికను త్వరగా ప్రభుత్వము వారికి పంప వలసియున్నందున ఈ సమగ్ర పథక నివేదికలను తయారు చేయు పనిని కూడా ఈ సంస్థ వారికే అప్పగించి తయారు చేయించి ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము.

3. మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము స్థానిక సంస్థల పరిధిలో 19 లక్ష్యాలు (మైల్ స్టోన్స్), రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో 17 లక్ష్యాలు మరియు స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తముగా 18 లక్ష్యాలతో 11 రంగాలలో సంస్కరణలు చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంగీకారము తెలుపుచూ కౌన్సిల్ వారి ఆమోదము.

4. మిషన్ స్టేట్‌మెంట్ మరియు అమృత్ మార్గదర్శకాల ప్రకారము అన్ని డిపార్టుమెంటులలో వ్యక్తిగత సామర్థ్యము పెంపొందించుకొనుటకు నిర్ణీత కాల పరిమితిలో శిక్షణ, నిధుల నిర్వహణలో గుర్తింపు, మానిటరింగ్ సామర్థ్యము పెంచుకొనుటకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారి అంగీకారము తెలుపుచూ కౌన్సిల్ వారి ఆమోదము.

పై తెలిపిన నాలుగు అంశములు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E9-134307/2015)

200/530- రాష్ట్ర ప్రభుత్వం 13వ ఆర్థిక ప్రణాళిక నిధుల ద్వారా 2010-11 సంవత్సరమునకు రూ.791.31 లక్షలు నగరపాలక సంస్థకు మంజూరు చేసినారు. తదుపరి డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్, హైదరాబాద్ వారు ప్రొసీడింగ్స్ నెం.6267/13FC/2010-11/H1/42, తేది: 24-3-2011 ద్వారా రూ.400.00 లక్షలకు Annual Development Plan (ADP) ఆమోదించినారు. ఆ ప్రొసీడింగ్స్ ద్వారా విడుదలైన నిధులతో పనులు పూర్తి చేయడమైనది. ఆ నిధుల యందు ఇంకను రూ.419.74 లక్షలు మిగులు కలదు. కౌన్సిలు వారి తీర్మానము నెం.808, తేది: 9-2-2015 నందు కొన్ని పనులకు ఆమోదము తెలిపియున్నారు. (కాపీ జతపరచడమైనది)

తదుపరి గౌ. మేయరు గారు మరియు కమీషనరు, నగరపాలక సంస్థ జాయింటు ఇన్‌స్పెక్షను నందు తీర్మానము నెం.808, తేది: 9-2-2015 లో ఆమోదించిన కొన్ని పనులు అత్యవసరముగా ఇతర గ్రాంటుల నిధుల ద్వారా పూర్తి చేయుట వలన మరియు

అత్యవసరములలో సేవింగ్స్ (మిగులు) నిధులకు ఈ క్రింద పేర్కొనబడిన పనులు ప్రతిపాదించడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|
| 1 | వెటర్నరీ కాలనీ మరియు NTR కాలనీల యందు 24x7 వాటర్ సప్లయి అమలుపరచుట | 200.00 |
| 2 | అన్ని మంచినీటి రిజర్వాయర్లకు SCADA సిస్టమ్ అమలుపరచుట | 100.00 |
| 3 | గిరిపురం నందు పాత 450mm డయా యు.జి.డి. పంపింగ్ మెయిన్ మార్చుట | 120.00 |

పైన ఉదహరించిన పనులు చేపట్టుటకు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి మంజూరు చేసిన చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.V1-144464/2010)

201/531- విజయవాడ నగరములో ప్రధానమైన రోడ్లు మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రంగా (24 x 7 శానిటేషన్) లిట్టర్ ఫ్రీ జోన్‌గా చేయుటకు ప్రతిపాదనలను తయారు చేయడమైనది. సదరు ప్రతిపాదనలలో ముఖ్య రోడ్లు షుమారుగా రోజుకు 58 కిలోమీటర్లు 3 షిఫ్టుల చొప్పున శుభ్రపరచవలెను. దీనిలో భాగంగా వర్కర్లు రోడ్డు చివర నుండి చివర వరకు ఫుట్‌పాత్‌లతో కలిపి శుభ్రపరచుట, ఫోన్ చేసిన వెంటనే ప్రతి షాపుల నుండి చెత్త సేకరించుట, నగర గోడలపై పోస్టర్లు అంటించకుండా గమనించుట, అంటించిన వాటిని తీసివేయుట, రోడ్లపై నిలబడిన నీటిని తొలగించి శుభ్రపరచుట మరియు సేకరించిన చెత్తను దగ్గరనున్న చెత్త కుండీ (Dumper Bin) కి చేర్చవలెను. ఈ పనిని కార్పోరేషన్ సిబ్బందితో చేయించినచో రోజుకు రూ.1,41,662/-లు ఖర్చు అగునని లెక్కించడమైనది.

ఈ విధానమును ఇంకనూ సమర్ధవంతముగా ఆధునిక పద్దతులతో నిర్వహించుటకు టెండర్లు పిలువగా అర్హత కలిగిన సంస్థ M/s.BVG India Ltd., Pune వారు ఈ పనిని రూ.1,36,924/-లకు చేయుటకు ముందుకు వచ్చినారు.

ఈ విషయముపై గౌ. మేయరు గారి ముందస్తు అనుమతితో M/s.BVG India Ltd., Pune వారికి 4 నెలల కాల పరిమితితో పైలెట్ పద్దతిన చేపట్టుటకు Letter of Acceptance (LOA) ఇచ్చుట జరిగినది. ఈ విధానము విజయవంతమయినచో తదుపరి ఈ విధానమును నగరపాలక సంస్థలో అమలుపర్చవచ్చును.

అందుపై ఈ విషయముపై ముందస్తుగా చేపట్టబడిన చర్యలు ధృవీకరణ (Ratify) చేయుటకు ఈ 4 నెలలకు అవసరమగు సొమ్ము షుమారుగా రూ.1,75,00,000/-లు సాధారణ బడ్జెట్ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఎఫ్.12-152020/2015).

202/532- ప్రస్తుత విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము 1961 సం.ములో అప్పటి అవసరములకు సరిపోవునట్లు నిర్మించబడుటవలన ప్రస్తుత కార్యాలయము కాలానుగుణముగా పెరిగిన సిబ్బంది అందరూ పనిచేయుటకు సరిపోక అసౌకర్యముగా వున్నది. ప్రస్తుత నగరపాలక సంస్థ కార్యాలయ వైశాల్యము అన్ని విభాగముల సిబ్బంది విధులు నిర్వహించుటకు సరిపడని దృష్ట్యా కొన్ని విభాగములు ప్రధాన కార్యాలయము వెలుపల వేర్వేరు భవనములలో విధులు నిర్వహించవలసి వస్తున్నది. అందువలన ప్రజలకు అసౌకర్యము కలుగు చున్నది. తదుపరి ఈ కార్యాలయం పురాతనమగుట వలన పైకప్పుకు పగుళ్ళు ఏర్పడి వర్షాకాలము నందు ముఖ్యమైన రికార్డులు తడిచి పాడయిపోవుచున్నవి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనానంతరం విజయవాడ నగరానికి వస్తున్న ప్రత్యేక గుర్తింపు దృష్ట్యా ప్రజా కార్యాలయమైన నగరపాలక సంస్థ కార్యాలయం నూతనత సంతరించుకోవలసిన అవసరం వున్నది. అందుపై సదరు నూతన భవన నిర్మాణమునకు M/s.NCPE కన్సల్టెంట్ ద్వారా డి.పి.ఆర్ తయారుచేయబడినది. సదరు డి.పి.ఆర్ ప్రకారము 1,20,000 చదరపు అడుగుల విస్తీర్ణము కలిగిన సెల్లార్, గ్రౌండ్ మరియు 6 అంతస్థుల నూతన కార్యాలయం నిర్మించుటకు నగరపాలక సంస్థ ప్రతిపాదనలు తయారు చేయడమైనది. ఈ నూతన కార్యాలయం ప్రస్తుత మరియు భవిష్యత్ అవసరాలకు సరిపడునట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఈ నూతన భవనమును ప్రస్తుత నగర పాలక ప్రాంగణంలో నైరుతి మూల ఖాళీ స్థలము నందు నిర్మించుటకు ప్రతిపాదించడమైనది. ఈ ప్రతిపాదిత భవనములో కొంత భాగము వాణిజ్య, వ్యాపార, ఆఫీసులకు అద్దెకు ఇచ్చుట ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయము కూడా చేకూరును.

ఈ నూతన 1,20,000 చదరపు అడుగుల సెల్లార్, గ్రౌండ్ మరియు 6 అంతస్థుల భవన నిర్మాణము రూ.32.00 కోట్లతో Pre fabricated framed RCC/PSC with Concrete Deck slab technology తో నిర్మించుటకు అంచనాలు తయారుచేయటమైనది. ఈ నూతన కార్యాలయములో కొంత భాగము వ్యాపార వాణిజ్య సముదాయమునకు అద్దెకు ఇచ్చుటకు మరియు నగరపాలక సంస్థ ఆఫీసు కార్యాకలాపాలు నిర్వహించుకొనుటకు అనుగుణంగా ప్రణాళికలు తయారుచేయటమైనది.

కావున పై తెలిపిన విధముగా 1,20,000 చదరపు అడుగుల సెల్లార్, గ్రౌండ్ మరియు 6 అంతస్తుల ఆఫీసు భవన నిర్మాణము రూ ॥ 32.00 కోట్లతో Pre fabricated framed RCC/PSC with Concrete Deck slab technology తో చేపట్టుటకు పరిపాలనా ఆమోదము కొరకు రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుటకు కౌన్సిలు వారి ముందుంచటమైనది. (Rc.CE-135102/2015)

203/533- షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ జాతుల ప్రజలు నివశించు ప్రదేశములలో పలు అభివృద్ధి పనులు చేపట్టుట కొరకు ప్రభుత్వము యాక్ట్-2013 గా పిలువబడు APSCSP అండర్ ప్లానును ప్రవేశపెట్టుట జరిగినది.

అందులో భాగంగా స్థానిక సంస్థల పరిధిలో 40 శాతం కన్నా ఎక్కువ మంది షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ జాతుల ప్రజలు నివశించు ప్రదేశములలో నెలకొన్న మౌలిక సదుపాయముల కల్పనలో వున్న లోటును సవరించి పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించుటకు నిర్ణయించడమైనది.

అందుపై నగర కమీషనర్ గారు మన విజయవాడ నగరంలో 40 శాతం షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ జాతుల ప్రజలు నివశించు వివిధ డివిజన్లలో రోడ్లు, డ్రైన్లు, వీధి దీపములు, నీటి సరఫరా, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణము మొదలగు సదుపాయములు కల్పించుటకు రూ.1974.60 లక్షల వ్యయము కాగల అంచనాలను ప్రభుత్వము వారికి సమర్పించుట జరిగినది. ప్రభుత్వములోని వివిధ స్థాయిలలో చర్చించిన పిమ్మట సదరు పనులకు ఆమోదము తెల్పుచూ 2015-16 రివైజ్డ్ బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థకు రూ.1974.60 లక్షలు మంజూరు చేయుట జరిగినది.

సదరు ప్రతిపాదిత పనులలో ముఖ్యమైన 4వ డివిజన్ యారం వారి వీధి నందు రూ.125.00 లక్షల అంచనాతో కళ్యాణ మండపము నిర్మించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది.

(Rc.EE.3-101325/2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

204/534- విజయవాడ నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా ప్రధాన కేంద్రము హెడ్ వాటర్ వర్క్సుకు VJA.005 సర్వీసు నెంబర్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుచున్నది. హెడ్ వాటర్ వర్క్సుకు ప్రస్తుత సామర్థ్యము 200 KVA డిమాండ్ ద్వారా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరుగుచున్నది. రెగ్యులేషన్ నెం.6, 2004 సంవత్సరము హానరబుల్ ఎ.పి.ఇ.ఆర్.సి. ద్వారా అదనపు విద్యుత్ వాడకమునకు సంబంధించిన 2015-16 సంవత్సరమునకు రూ.79,39,300/-లను విద్యుత్ శాఖ వారు చెల్లించవలసినదిగా లెటర్ ద్వారా తెలియపరచినారు. విద్యుత్ శాఖ వారు పంపించిన లెటర్ జతపర్చడమైనది.

సదరు లెటరు అనుసరించి 2015-16 సంవత్సరమునకు ఏప్రిల్, 2014 నుండి మార్చి, 2015 వరకు నెలసరి విద్యుత్ వాడకము సరాసరి రూ.81,28,665.65 పై.లుగా నమోదు కాబడివున్నది. రెండు నెలలకి సరాసరి విద్యుత్ వాడకము రూ.1,62,57,331.22 పై.గా నమోదు కాబడినది. సదరు నగరపాలక సంస్థ వారు చెల్లించిన డిపాజిట్ రూ.83,18,036/-లు. కావున సదరు రెండు నెలల తలసరి విద్యుత్ వాడకము నుండి నగరపాలక సంస్థ వారు చెల్లించిన డిపాజిట్ మొత్తము మినహాయించగా మిగిలిన రూ.79,39,300/-లు (అక్షరాల డెబ్బది తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల రూపాయలు) విద్యుత్ సంస్థ వారికి చెల్లించవలసియున్నది. కావున, పై అధికారులకు తెలియపరచుచూ మరియు కౌన్సిల్ వారి పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ ఖర్చును 2015-16 మున్సిపల్ రెవిన్యూ బడ్జెట్‌లో వాటర్ సప్లయ్ నిర్వహణ మరియు కెమికల్స్ కొరకు కేటాయించిన ప్రొవిజను రూ.37 కోట్లు, పేజ్ నెం.28 నుండి చేపట్టుటకు మరియు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఆఫీసు సూచన వుంచడమైనది.
(ఆర్.సి.నెం.ఇ6-146854/2015)

205/535- ది.29-01-2016న శ్రీ డి.ఈశ్వర్, ప్రెసిడెంట్, మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, విజయవాడ నగరపాలక సంస్థ వారు తమ అర్జీ నందు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారు మెడికల్ హెల్తు కార్డు స్కీముపై హెల్తు కార్డులు ఆంధ్రప్రదేశ్ నందు అందరు ప్రభుత్వ ఉద్యోగులకు అవకాశము కల్పించడమైనదనియూ, ఆ స్కీము ప్రకారము 60% ప్రభుత్వము వారు, 40% ఉద్యోగి భరించే విధముగా ఉన్నదని తెలియజేస్తూ సదరు ఉద్యోగి షేర్ క్రింద నెలవారీ జీతముల నుండి ప్రభుత్వముచే నిర్ణయించబడిన ధర చెల్లించవలసియున్నదని తెలియజేయుచూ, ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ నందు మెడికల్ రీయింబర్సుమెంటు స్కీము ఉన్నదనియూ, కానీ సదరు స్కీము ప్రకారము ఉద్యోగి వైద్య సేవలు పొందిన తదుపరి గవర్నమెంటు వారి ఉత్తర్వులకు లోబడి మొత్తము ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థే వాపసు చేయుట జరుగుచున్నది. అందువలన విజయవాడ నగరపాలక సంస్థపై 100% ఆర్థిక భారము పడుచున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఇవ్వబడుచున్న మెడికల్ హెల్తు కార్డు స్కీముపై హెల్తు కార్డులు విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరు పర్మినెంటు సిబ్బందికి కూడా అవకాశము కల్పించిన యెడల నగరపాలక సంస్థ ఖజానాకు 40% ఆర్థిక

భారము తగ్గును. మరియు సిబ్బంది కూడా హెల్తు కార్డులపై ఎటువంటి నగదు చెల్లించకుండా వైద్య సేవలు పొందు ప్రయోజనము కలుగును. సదరు 40% ఉద్యోగి షేరు క్రింద నగరపాలక సంస్థ సిబ్బంది నెలవారీ జీతము నుండి ప్రభుత్వము వారు ప్రభుత్వ ఉద్యోగులకు నిర్ణయించిన మొత్తము వారి జీతముల నుండి రికవరీ చేసి చెల్లించవలసియున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఇవ్వబడుచున్న మెడికల్ హెల్తు కార్డు స్కీముపై హెల్తు కార్డులు విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరు పర్మినెంటు సిబ్బందికి కూడా అవకాశము కల్పించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకుగాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-103916/2016 (E.No.38478/2016)

206/536- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.279, తేది: 31-12-2015 ను చదవడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థల యందు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నియమములు 2015 ప్రకారము పారిశుద్ధ్య పనులు రేషనలైజేషన్‌చేసి ఒక క్రమబద్ధముగా నిర్వహించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ అమలు చేయుటకుగాను మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.279, తేది: 31-12-2015ను రికార్డు చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సిఎఫ్.15-101478/2016).

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K)–Jan. 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము మరియు స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, శ్రీమతి షేక్ సహేరాభాను, శ్రీమతి కొరికాని అనురాధ, శ్రీమతి నాగోతి నాగమణి మరియు శ్రీమతి పిరియా జగదాంబ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన**

207/537 - స్థానిక 53వ డివిజన్ రామకృష్ణాపురంలో ప్రజల అవసరాల కొరకు నూతనముగా కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణం త్వరలో పూర్తి కాబడుతుంది. కనుక నూతనంగా నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటీ హాలుకు డివిజన్‌లో పలు సేవలను అందించిన కీ.శే. శ్రీ గొట్టుముక్కల వెంకట రామరాజు గారి జ్ఞాపకార్థం వారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రజలు కోరుచున్నారు.

కనుక ప్రజల కోరిక ననుసరించి, 53వ డివిజన్‌లో నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటీ హాలుకు "కీ.శే. శ్రీ గొట్టుముక్కల వెంకట రామరాజు" గారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.29-01-2016 శుక్రవారము ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి కొత్త రమాదేవి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్య
28. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
29. శ్రీమతి గుర్రం కనకదుర్గ
30. శ్రీమతి నాగోతి నాగమణి
31. శ్రీమతి కొరికాని అనురాధ
32. శ్రీ వెనుతురిమిల్లి హరనాధ స్వామి
33. శ్రీమతి సుకాషి సరిత
34. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
35. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
36. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
37. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
38. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
39. శ్రీ షేక్ ఆసిఫ్
40. శ్రీమతి పైడిమాల సుభాషిణి
41. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
42. శ్రీమతి కొండపల్లి అనసూయ
43. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
44. శ్రీ ఆత్కూరి రవికుమార్
45. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
46. శ్రీ గండూరి మహేష్
47. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
48. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
49. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
50. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
51. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
52. శ్రీమతి పిరియా జగదాంబ
53. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
54. శ్రీ నందెపు జగదీష్
55. శ్రీమతి పైడి తులసి
56. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీ కోలపల్లి గణేష్

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ బొద్దు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

### సంతాప తీర్మానములు:

1) శ్రీ పి.వి.రామారావు గారు ది.17-01-2016న స్వర్గస్థులైనారు. వీరు కృష్ణా జిల్లా కైకలూరు మండలం వెంట్రప్రగడ గ్రామము నందు జన్మించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో నాలుగుసార్లు శాసనమండలి సభ్యులుగా పనిచేసినారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.జె.పి. అధ్యక్షులుగా రెండుసార్లు పదవిని నిర్వహించినారు. తదుపరి సిక్కిం రాష్ట్ర గవర్నరుగా పదవీ బాధ్యతలు

చేపట్టినారు. వీరి మృతికి తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సంతాపం తెలియపరుస్తుంది.

2) గత సంవత్సరము నవంబరు 17వ తేదీన చిత్తూరు నగర మేయరు శ్రీమతి కఠారి అనూరాధ దంపతులు దారుణ హత్యకు గుర్రైనారు. వారి మరణమునకు చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సంతాపం తెలియపరుస్తుంది.

3) రాజమహేంద్రవరము (రాజమండ్రి) నగరపాలక సంస్థ ప్రథమ మేయరుగా ఎన్నికైన శ్రీ మాటూరి శ్రీనివాస చక్రవర్తి గారు (53 సం.లు) ది.15-01-2016న తీవ్ర గుండెపోటుతో మరణించారు. 2003వ సంవత్సరము గోదావరి పుష్కరాల నిర్వాహణలో ప్రముఖ పాత్ర వహించారు. వీరి అకాల మృతికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సంతాపం తెలియపరుస్తుంది.

4) శ్రీ పుట్టగుంట సత్యన్నారాయణ గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా మరియు కో-ఆప్షన్ మెంబరుగా నగరపాలక సంస్థ నందు సేవలందించి ఇటీవల కీర్తిశేషులైనారు. వీరి మృతికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సంతాపం తెలియపరుస్తుంది.

| | |
|---|---|
| 1/331 | ధృవీకరించడమైనది. |
| 2/332 | ప్రశ్నలు - జవాబులు |
| 3/333 | ఆఫీసు వారు ఇంక్రిమెంటు నిలుపుదల చేయుచూ ది.17-01-2015న జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 4/334 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 5/335 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 6/336 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 7/337 | వాచ్‌మెన్‌ను నియమించియున్నందున దీనిపై తీర్మానము అవసరము లేదు. |
| 8/338 | ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయడమైనది. |
| 9/339 | వాయిదా వేయడమైనది. |
| 10/340 | ఆఫీసు సూచనను ఆమోదిస్తూ కమీషనరు గారికి నియామకపు అధికారములు ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 11/341 | అధికారుల చర్యలను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 12/342 | ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేస్తూ తీర్మానించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెలిపినారు. |

| | |
|---|---|
| 13/343 | ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేస్తూ తీర్మానించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెలిపినారు.<br>పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి బి. నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీమతి పైడిమాల సుభాషిణి; శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి; శ్రీమతి బి. సంధ్యారాణి గార్లు బలపర్చినారు<br>**<u>సవరణ తీర్మానము</u>:**<br>B.O.T. పద్ధతి ప్రకారం నిర్వహించుటకు PAGE UM SERVICES LTD., SINGAPOOR వారికి యివ్వడానికి పెట్టిన ర్యాటిఫై తీర్మానమును సవరణ చేయవలసినదిగా కోరటమైనది.<br>పై సవరణ తీర్మానమునకు అనుకూలముగా 15 మంది సభ్యులు, వ్యతిరేకముగా 31 మంది సభ్యులు ఓటువేసినారు. కనుక సవరణ తీర్మానము వీగిపోయినది. |
| 14/344 | నగరపాలక సంస్థ పరిదిలోలేని అంశము కావున తిరస్కరించడమైనది. |
| 15/345 | ఫించనుదారుల ఇబ్బందుల పై ప్రభుత్వము తగు చర్యలను ముందుగానే తీసుకొనుచున్నందున దీని పై తీర్మానము అవసరము లేదు. |
| 16/346 | శంఖుస్థాపన సమయములోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సదరు పై వంతెనకు కనకదుర్గమ్మ పై వంతెన అని నామకరణము చేసినందున దీనిపై తీర్మానము అవసరము లేదు. |
| 17/347<br>110/440 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 18/348 | ప్రతిపాదన ఆమోదిస్తూ వైద్య ఆరోగ్య శాఖ వారి అనుమతి కోరుచూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 19/349 | గౌరవ కార్పోరేటరు గారు సూచించిన ఎవరికి అభ్యంతరము లేని ప్రాంతాలలో డస్టుబిన్‌లు ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 20/350 | మంచినీటి సరఫరా మెరుగుదలకు, నీటి కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 21/351 | సంపునకు తక్షణమే ప్రహరీగోడ నిర్మించాలని తీర్మానించడమైనది. |
| 22/352 | డివైడరు ఎత్తు పెంచుతూ సెంట్రల్ లైటింగును కూడా ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 23/353 | తక్షణమే బహుళ అంతస్తుల షాపింగు కాంప్లెక్సు నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 24/354<br>77/407<br>175/505 | రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు జి.వో నెం: 279, తేది:31-12-2015 ప్రకారము పారిశుద్ధ్య పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 25/355 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 26/356 | తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 27/357 | తక్షణమే ఇంజనీరింగు పనులకు సంబంధించి ఆయా పనుల ప్రాంతాలలో పనుల వివరముల బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 28/358<br>29/359<br>119/449 | కృష్ణా పుష్కర గ్రాంటు నిధుల నుండి చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 30/360 | తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 31/361<br>32/362<br>33/363<br>34/364<br>35/365<br>36/366 | రోడ్లు మరియు భవనముల ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 37/367 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 38/368 | కార్పోరేటరు గారి సొంత నిధులతో నిర్మాణము చేయుటకు ఆమోదించడమైనది. |
| 39/369<br>40/370<br>41/371 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/372<br>43/373 | స్టామ్ వాటర్ డ్రెయిన్ల నిధుల నుండి పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 44/374<br>45/375<br>46/376 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 47/377 | తక్షణమే మరమత్తులు నిర్వహించి పార్కును అభివృద్ధి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 48/378 | అర్బన్ హెల్త్ కమ్యూనిటి సెంటర్లకు, ఆసుపత్రుల నిర్వాహణకు ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల నుండి (EOI)టెండర్లు పిలిచినందున దీనిపై తీర్మానము అవసరము లేదు. |
| 49/379 | మెయిన్ గేటు, లైట్లు, ఆట పరికరములు ఏర్పాటు చేసి పార్కు అభివృద్ధికి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 50/380 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 51/381 | విధి విధానాలు రూపొందించి, మా ఇంటి మహాలక్ష్మి పథకమును అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 52/382 | ఎన్.టి.ఆర్. సొంత నివాస గృహ పథకము విధి, విధానాలకు లోబడి అర్హులైన వారందరికి ఇంటి ఋణ సదుపాయము కొరకు ఋణము మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 53/383<br>54/384<br>55/385<br>56/386 | రోడ్లు, డ్రెయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటీ చేసిన తీర్మానాలను తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 57/387 | తక్షణమే స్కూలుకు మరమ్మత్తులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 58/388<br>59/389 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 60/390 | యస్.సి., యస్.టి. సబ్-ప్లాను క్రింద అంచనాలు రూపొందించినందున తక్షణమే పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 61/391<br>62/392 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 63/393<br>97/427 | నియమ నిబంధనలకు లోబడి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులను మంజూరు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 64/394 | 103 కౌంటరు ద్వారా అర్జీలు దాఖలు చేసుకొన్న ఫించనుదారులకు వరుస క్రమంలో ఫించన్లు మంజూరు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 65/395 | తక్షణమే సదరు డ్రెయిన్లు, బాటాలు ఎత్తు పెంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 66/396 | ఇప్పటికే 150 బండ్లను ఇవ్వడము జరిగినందున మిగిలిన 100 బండ్లను తక్షణమే డివిజనులకు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 67/397<br>68/398<br>69/399<br>70/400<br>71/401 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 72/402 | తక్షణమే అనుమతులు పొంది బస్ షెల్టరు నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 73/403<br>76/406<br>78/408<br>99/429<br>167/497 | జాతీయ రహదారుల శాఖ వారిని అవసరమైన చోట్ల సబ్-వేల నిర్మాణము చేపట్టవలసినదిగా కోరడమైనది. |
| 74/404<br>75/405 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 79/409 | రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 80/410 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 81/411 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 82/412 | సి.ఆర్.డి.ఏ., మరియు ఇరిగేషను శాఖ వారిని వంతెన నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 83/413 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 84/414 | యస్.సి., యస్.టి., సబ్-ప్లాను క్రింద మెట్లు, రోడ్లు మరమ్మత్తులు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 85/415 | విషయము కోర్టులో వున్నందున, తీర్మానము అవసరము లేదు. |
| 86/416 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 87/417 | యస్.సి., యస్.టి., సబ్ ప్లాను క్రింద తక్షణమే రోడ్ల నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 88/418 | ఎలక్షను కమిషను వారు ఎన్నికల సమయములో నిర్ధారించిన డివిజను సరిహద్దులను గౌరవ కార్పోరేటరుకు తెలియచేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 89/419<br>90/420<br>91/421<br>92/422 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 93/423 | ప్రతిపాదన ఆమోదిస్తూ సి.ఆర్.డి.ఏ.వారిని ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది. |

| | |
|---|---|
| 94/424 | ప్రధాన మంత్రి ముద్రా ఋణములు అర్హులకు మంజూరు చేస్తున్న కారణముగా తీర్మానము అవసరము లేదు. |
| 95/425 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 96/426<br>169/499 | తగు చర్యలు చేపట్టవలసినదిగా సివిల్ సప్లయి శాఖ వారిని కోరడమైనది. |
| 98/428<br>123/453<br>185/515 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 100/430 | ఎన్.టి.ఆర్. మరియు ఎ.యం.సి.కాంప్లెక్సుల అసోసియేషన్స్ సభ్యులే వారి సొంత నిధులతో సెక్యూరిటీ గార్డులను నియమించుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 101/431 | తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది. |
| 102/432<br>103/433 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 104/434 | అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. ఇంకనూ గౌరవ కార్పోరేటర్లు కోరిన చోట తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 105/435<br>118/448<br>122/452 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 106/436 | రోడ్లు, భవనముల ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 107/437 | తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరుచూ తీర్మానించడమైనది. |
| 108/438<br>109/439<br>112/442 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 111/441 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 113/443 | ప్రతిపాదన ఆమోదిస్తూ 104/434 తీర్మానము అమలు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 114/444<br>115/445<br>116/446 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 117/447<br>168/498 | ఇరిగేషను శాఖ వారిని స్నానఘట్టాల మరమ్మత్తులు చేపట్టవలసినదిగా కోరడమైనది. |
| 120/450 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 121/451 | ప్రతిపాదన తప్పనిసరిగా అమలు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 124/454 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 125/455<br>126/456<br>129/459<br>130/460<br>131/461 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 127/457 | ఇప్పటికే లీజు ఖరారు అయినందున అధిక అద్దెలు వసూలు చేయకుండా అధికారులు తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 128/458 | తగు చర్యలు చేపట్టవలసినదిగా పట్టణ ప్రణాళికా శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 132/462<br>136/466<br>140/470 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 133/463 | పూర్తి అవగాహన వచ్చే వరకు మాన్యువల్‌గా కూడా బిల్డింగు ప్లానులను మంజూరు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 134/464 | స్ట్రామ్‌వాటర్ డ్రెయిన్ల నిధులతో నగరపాలక సంస్థ పనులు చేపట్టే విధముగా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరడమైనది. |
| 135/465 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 137/467 | ప్రతిపాదన ఆమోదిస్తూ స్వర్గపురిని పూర్తిగా పునరుద్ధరించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 138/468 | ఆమోదించడమైనది. |
| 139/469 | రియల్ ఎనర్జీ వారికి బకాయిలు చెల్లించే సమయములో తగు చర్యలు చేపట్టవలసినదిగా కమిషనరుగారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 141/471 | పోలీసు శాఖ మరియు జాతీయ రహదారుల శాఖల వారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 142/472 | ఎక్సైజ్ శాఖ వారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరడమైనది. |
| 143/473<br>144/474<br>146/476<br>149/479 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 145/475<br>147/477 | స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిధుల నుండి పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 148/478 | తక్షణమే స్కూలు ఆవరణను మరమ్మత్తులు నిర్వహించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 150/480 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 151/481 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 152/482<br>153/483<br>156/486<br>157/487<br>158/488<br>159/489<br>160/490 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 154/484 | అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. ఇంకనూ గౌరవ కార్పోరేటర్లు కోరిన చోట తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 155/485 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |
| 161/491<br>162/492<br>163/493<br>164/494 | కృష్ణా పుష్కర గ్రాంటు నిధుల నుండి చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 165/495 | తక్షణమే మెరక చేయించి కాంపౌండు వాలు నిర్మాణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 166/496 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి నివేదించడమైనది. |

| | |
|---|---|
| 170/500<br>171/501<br>173/503<br>177/507 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 172/502 | కాలువ గట్లు అన్నీ వాకింగ్ ట్రాక్‌లుగా చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 174/504 | యస్.సి., యస్.టి.,జనాభా ప్రాతిపదికన పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 176/506 | తగు చర్యలు చేపట్టవలసినదిగా కమిషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 178/508<br>179/509 | ఎన్నికల కమిషన్ వారు ఎన్నికల సమయములో నిర్ధారించిన డివిజను డోరు నెంబర్ల ప్రకారము ఓట్లను సరిచేయవలసినదిగా అధికారులను కోరుచూ తీర్మానించడమైనది. |
| 180/510<br>181/511<br>182/512<br>183/513<br>187/517<br>188/518<br>189/519 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 184/514 | నగరపాలక సంస్థ రెవిన్యూ మరియు పబ్లిక్ హెల్త్ శాఖల వారు ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి నోటీసులు అందచేసి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 186/516 | జి.వో.నెంబరు 296 ఈ ప్రాంత ఇండ్ల యజమానులకు వర్తించదు. అయినప్పటికిని గతములో ఈ ప్రాంత ప్రజలకు రిజిష్ట్రేషన్లు జరిపి పట్టాలు ఇచ్చిన విధముగానే ప్రస్తుతము కూడా అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 190/520 | స్థానిక సంస్థల అధికారాలను నిర్వీర్యము చేస్తూ గత ప్రభుత్వము తేది: 19-01-2010న ఇచ్చిన జి.వో.నెంబరు.68ను రద్దుపరచి తిరిగి నగరపాలక సంస్థలకే టీచర్ల బదిలీల అధికారము కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 191/521 | ప్రతిపాదన ఆమోదిస్తూ మునిసిపల్ కార్పొరేషను చట్టమును సవరణ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |
| 192/522 | ప్రభుత్వము అనుమతికి లోబడి అమ్మకము చేయుటకు ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 193/523 | కాంట్రాక్టు పొడిగింపునకు ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 194/524 | మెట్రోపాలిటన్ సిటీగా నోటిఫై చేయుటకు ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేస్తూ ఆమోదించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెలుపుతూ వాకౌట్ చేసినారు. |
| 195/525<br>196/526<br>197/527 | తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది. |
| 198/528 | ఆఫీసు సూచనను ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 199/529 | తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది. |
| 200/530 | ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫైచేస్తూ ఆమోదించడమైనది. |
| 201/531 | ఆఫీసు వారి ప్రతిపాదనను ఆమోదించడమైనది.<br>ఈ తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు తమ నిరసనను తెలిపినారు. |
| 202/532 | నూతన కార్యాలయ భవన నిర్మాణమునకు పరిపాలనా ఆమోదము కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 203/533 | ఆఫీసు వారి ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 204/534 | విద్యుత్ శాఖ వారితో సంప్రదింపులు జరిపి తగు చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరుగారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 205/535 | రాష్ట్ర ప్రభుత్వము అమలు జరుపుతున్న హెల్త్ కార్డు స్కీము విధానమును నగరపాలక సంస్థలోని అందరు పర్మినెంటు సిబ్బందికి కూడా అవకాశము కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 206/536 | జి.ఓ.యం.యస్.నెంబరు: 279, తేది: 31-12-2015ను రికార్డు చేయడమైనది.<br>1) పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీమతి బి.నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ మరియు శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.<br>**<u>సవరణ తీర్మానము</u>**:<br>విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పనులు ప్యాకేజీలుగా విభజించి, ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ. నెం.279ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.<br>పై సవరణ తీర్మానమునకు అనుకూలముగా 13 మంది సభ్యులు, వ్యతిరేకముగా 26 మంది సభ్యులు ఓటువేసినారు. కనుక సవరణ తీర్మానము వీగిపోయినది.<br>****<br>2) పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి బి.నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ మరియు శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబర్లు బలపర్చినారు.<br>**<u>సవరణ తీర్మానము</u>**:<br>విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పనులు ప్యాకేజీగా విభజించి, ప్రైవేట్ కాంట్రాక్టులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ. నెం.279ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.<br>పై సవరణ తీర్మానమునకు అనుకూలముగా 13 మంది సభ్యులు, వ్యతిరేకముగా 26 మంది సభ్యులు ఓటువేసినారు. కనుక సవరణ తీర్మానము వీగిపోయినది. |
| 207/537 | వాయిదా వేయడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో రాత్రి గం.7.50 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- సి.హెచ్. ధనుంజయ్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు //

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.